జవహర్ మెమోరియల్ విద్యాసికేతనీ
విద్యానగర్, విజయవాడ-7 ఫోన్: 86302, 86489
నూతన సంవత్సర శుభాకాంక్షలు:
జనవరి 21 న తరగతులు ప్రారంభము
అక్షరాభ్యాసమునుండి ఆంధ్రామెట్రిక్ వరకు బోధింపబడును. అన్ని తరగతులలో పరిమితమయిన సీట్లు. జనవరి 7వ తేదీనుండి కొత్త బాలబాలికలు స్వీకరింపబడును. పబ్లిక్, లేబొరేటరీ వసతులు గలవు.
శ్రీ వి.ఎస్.సూర్యప్రకాశరావు బి. ఎ. బి. ఇడి., ప్రిన్సిపాల్ | శ్రీ అరిగపూడి పూర్ణచంద్రరావు బి. ఎ. బి. ఇడి., వ్యవస్థాపకులు

ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
7-1-'74
THE ANDHRA PATRIKA
Regd VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంచిక : 272
పుటలు : 4
వెల : 18 పైసలు

File Copy
304649

సరుకులు— రంగులు— డిజైనులు— లేటెస్ట్ కొత్తవి.
పండుగలకు వారికివలసిన ఫ్రాక్స్, స్కిర్టులు, బనీనులు, పట్టు పావడాలకు, పర్టింగులకు, సూటింగులకు— ఒకసారి విచ్చేసి పండుగకు కావలసిన వస్త్రములు ఎన్నుకొనండి.
బలభద్ర రామకృష్ణయ్య
మన్న సత్యనారాయణమూర్తి & కో.
మెయిన్ బ్రాంచ్ విజయవాడ-1 Ph. 76336.
Fresh Arrivals : బెనారస్ పరెలు.
సరుకులు— రంగులు— డిజైనులు— లేటెస్ట్ కొత్తవి

ఆహారధాన్యాల అక్రమ రవాణాదారులను రక్షణచట్టం కింద నిర్బంధానికి ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : రాష్ట్ర సరిహద్దులలో ఆహారధాన్యాలు అక్రమ రవాణా జరగకుండా నిరోధించడానికి ఆరుగురు డి. ఎస్. పి. లను ప్రభుత్వం నియమించింది. వారు వుంగనూరు, నెల్లూరు, అనంతపురం, నిజామాబాద్, శ్రీకాకుళం, హైదరాబాద్, ఆదిలాబాదులలో కార్యాలయాలు పెట్టుకుని వ్యవహరిస్తారు.

అక్రమ రవాణా చేసే వారిని దేశరక్షణ చట్ట నిబంధనల క్రింద నిర్బంధంలో పరిమితమైనకాలం వుంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటనలో విశేషాలు

విజయవాడ, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరి మండలాల పర్యటనకు హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. వారి వెంట ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, మంత్రులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, రాజశ్రీ సాగి సూర్యనారాయణరాజు ఉన్నారు.

ముఖ్యమంత్రికి సికింద్రాబాద్ స్టేషనులో మిత్రులు హృదయపూర్వకమైన వీడ్కోలు ఇచ్చారు. ఖాజీపేట, వరంగల్లులలో అధికారులను, అనధికారులను తమను చూడ వచ్చిన వారిని ఆయన కలుసుకున్నారు. వరంగల్ కలెక్టరు శ్రీ మాధవరావు, వరంగల్ డి. ఎస్. జి. శ్రీ పున్నయ్య, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు శ్రీ భాస్కరరావు వారిని కలుసుకున్నారు.

ధరలు తగ్గుముఖం

రాష్ట్రాన్ని స్వేచ్ఛావనిండలం చేశాక ఆహారధాన్యాల ధరలు ఎంతవరకు తగ్గాయని వారి నుంచి తెలుసుకున్నారు. మూడు రూపాయల వరకు క్వింటాల్‌కు ధర తగ్గినదని అక్కడివారు చెప్పారు.

హైదరాబాద్‌లో ధరలు బస్తాకు ముప్పయి నుంచి ఇరవై రూపాయల వరకు తగ్గాయని ఒక అధికారి రాజధానిలో ముఖ్యమంత్రికి తెలియజేశారు. విశాఖలో కూడా ధరలు తగ్గాయని తెలిసింది.

ఖమ్మం, మధిర, విజయవాడ స్టేషనులలో చాలా మంది ముఖ్యమంత్రిని చూసి పుష్పమాలలు సమర్పించి స్వాగత మివ్వారు.

విజయవాడలో అధికారులు, అనధికారులు వారిని కలుసుకున్నారు. ఏలూరు, రాజమహేంద్రవరం, చామర్లకోట, తుని మున్నగు స్టేషనులలో వారికి స్వాగత మివ్వబడినది.

—:o:—

రాష్ట్రపతి గిరి మద్రాసు రాక

మద్రాసు, జనవరి 6 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి మధురై నుంచి నేటి ఉదయం 10.20 గంటలకు ఇక్కడికి వచ్చారు. ఈయన మద్రాసులో మూడు రోజులు వుంటారు. రాష్ట్రపతి తన సతీమణి శ్రీమతి సరస్వతీబాయిగిరితో కలసి వైమానిక దళానికి చెందిన ఆవ్రో విమానంలో వచ్చారు.

మీనంబాకం విమానాశ్రయంలో రాష్ట్రపతికి తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, రాష్ట్రమంత్రులు శ్రీ పి. ఆర్. నెడుంచెజియన్, శ్రీ పి.యు.చణ్ముగం, ఎం. కన్నప్పన్, శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. పి. శివజ్ఞానమణి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు, స్థానికంగా ఉన్న మూడు సైనిక దళాల ప్రధానాధికారులు స్వాగతం ఇచ్చారు.

—:o:—

బంగ్లా ఎన్నికల్లో 40 మంది హత్య

ఢాకా, జనవరి 6: బంగ్లాదేశ్‌లో కిందటి నెల 12 రోజులపాటు దేశవ్యాప్తంగా స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో 40 మంది చంపబడ్డారని అధికారులు అంచనా వేశారు.

ముందుగా ఆలోచించి జరిపిన దాడుల ఫలితంగా వందనుంచి 2 వందల మంది వరకు పాల్గొనలేనివారని అధికారులు అంచనా వేశారు.

స్థానిక తత్వాల వల్ల 450 పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు జరిగాయని స్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రి తెలిపారు.



గుంటూరులో జరిగిన 315 రోటరీ జిల్లా సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తున్న రోటరీ జిల్లా గవర్నర్ శ్రీ వి. ఉమామహేశ్వరరావు. ప్రధాన అతిథి న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి, శ్రీ మద్ది సుదర్శనం ప్రభృతులను కూడ ఈ చిత్రంలో చూడవచ్చు.

రాష్ట్రంలో టూరిస్ట్ కేంద్రాల అభివృద్ధి : ప్రెస్‌క్లబ్ సభలో మంత్రి దేవానందరావు ప్రకటన

విజయవాడ, జనవరి 6 : వివిధ ప్రాంతాల ప్రజల మధ్య అవగాహన పెంపుదలకు టూరిజం అభివృద్ధి చాలా అవసరమని రాష్ట్రంలోని టూరిస్టు కేంద్రాలను ఆకర్షవంతంగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కృషి చేయగలదని రాష్ట్రటూరిజం, గ్రంథాలయాల శాఖమంత్రి డాక్టర్ దేవానందరావు నేటి ఉదయం స్థానిక "ప్రెస్‌క్లబ్" సమావేశంలో తెలియజేశారు.

టూరిజం పెద్ద పరిశ్రమ అని విదేశాలలో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి, టూరిస్ట్ కేంద్రాలను ఆకర్షవంతంగా రూపొందిస్తారని ఆయన చెప్పారు. పనరుల కొరత బాబ్బంది వున్నప్పటికీ, కేంద్రం తోడ్పాటుతో మన రాష్ట్రంలో విహారయాత్రా కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టూరిస్ట్ కేంద్రాలకు జర్నలిస్టుల పర్యటనలు ఏర్పాటు చేసి, ఆ టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి సలహాలు పొందగలమన్నారు.

విజయవాడవద్ద టూరిస్ట్‌హోమ్ నిర్మాణం ప్రతిపాదనపై మళ్ళీ కేంద్రంతో సంప్రతింపులు జరిపి, ఆ టూరిస్టుహోమ్ నిర్మాణం జరిగేటట్టు చూడగలమని ఆయన హామీ యిచ్చారు. విజయవాడలో పనిచేయకుండా నిలిచిపోయిన "టూరిస్టు కోచ్" మరమ్మతు చేయించి, దానిని మళ్ళీ సర్వీసులోకి ప్రవేశ పెట్టించగలమన్నారు.

గ్రంథాలయోద్యోగుల సమస్యలు

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలుపుతూ ఈ సందర్భంగా గ్రంథాలయాల సిబ్బంది జీతాల బకాయిలు, సర్వీసుల క్రమబద్ధం వంటి సమస్యలను గురించి ప్రస్తావించి, వీటిని సత్వరమే పరిష్కరించడం జరుగగలదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులస్థాయి ఏర్పరిచే విషయమై కృషి జరగగలదన్నారు.

విజయవాడ ప్రెస్‌క్లబ్ గ్రంథాలయానికి ప్రభుత్వం తగు సహాయం చేయగలదని మంత్రి హామీ యిచ్చారు.

సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ వి. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. ఆంజనేయులు, శ్రీ జంగారయ్య మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

ఎరువుల కొరతపై 20న అధికారులు అనధికారుల చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : రాష్ట్రం ఎదుర్కొంటున్న ఎరువుల కొరత గురించి చర్చించడానికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ నెల 20వ తేదీన ఇక్కడ అధికారుల, అనధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

రసాయనిక ఎరువుల ధరలు పీకటి బజారులో విపరీతంగా పెరిగిపోయిన దృష్ట్యా రైతాంగం ఎదుర్కొంటున్న యిబ్బందులను గూర్చి శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య యిటీవల ఉప ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఒరిస్సా, బీహారులలో ప్రభుత్వ ఎరువుల కర్మాగారం నుంచి సరఫరా అవుతున్న రసాయనిక ఎరువులు రైతులకు నిర్ణీత ధరలకు దొరుకుతున్నాయని, తమిళనాడులో కూడా స్వల్పకాలం తేడాలో ఎరువులు పుష్కలంగా దొరుకుతున్నాయని శ్రీ రోశయ్య వివరించారు. ఎరువుల సరఫరాలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌ను చిన్న చూపు చూస్తున్నదని శ్రీ రోశయ్య ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అవసరమయితే ఈ సందర్భములో కేంద్రం వద్దకు శాసనసభ్యులతో ఒక రాయబార వర్గాన్ని పంపి, రాష్ట్ర అవసరాలను గురించి కూలంకషంగా చర్చించి, యితోధికంగా ఎరువులు కేటాయించబడేటట్టు సమర్థించాలని ఆయన సూచించారు.

ఎరువుల సరఫరా విషయంలో అందరితో చర్చించి పరిష్కరించడానికి ఈ నెల 20వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపినట్లు శ్రీ రోశయ్య వెల్లడించారు.

రాబోయే సాగు తరుణం ప్రారంభం కానున్నందువల్ల ఎరువుల సరఫరా విషయంలో నిర్దిష్టమయిన చర్యలు తీసుకోవాలని శ్రీ రోశయ్య విజ్ఞప్తి చేశారు.

ఆహారపదార్థాలలో కల్తీచేసే వ్యాపారులకు తీవ్ర శిక్షలు: మంత్రి రాజమల్లు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : ఆహార పదార్థాలను కల్తీచేసే వ్యాపారులను తీవ్రంగా శిక్షిస్తామని రాష్ట్ర, వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు హెచ్చరించారు. ఆహారకల్తీ నేరాలు గురించి వచ్చే ఫిర్యాదులను విచారించి, సత్వర చర్యలు తీసుకొనడానికి రాజధానిలోను, ఇతర కేంద్రాలలోను ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా మంత్రి తెలియజేశారు.

శ్రీ రాజమల్లు నేటి మధ్యాహ్నం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆహారకల్తీ నేరాలు చేసేవారిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడానికి గట్టి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.

నిర్లక్ష్యంగా, వ్యాపారులుగాని అధిక సంఖ్యలో అక్రమ పద్ధతులకు బాధ్యులని ప్రభుత్వం భావించడం లేదనీ, అయితే కొద్ది మంది అక్రమంగా ప్రవర్తించడంవల్ల అందరికీ కళంకం చుట్టుకొంటుందనీ మంత్రి వివరించారు. ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాన్ని పరిరక్షించవలసిన కర్తవ్యం ప్రతి ఒక్కరి పైనా ఉన్నదని ఆయన అన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, కల్తీలేని ఆహార పదార్థాలు అందేటట్లు చూడటానికి ప్రభుత్వం ఆతృత చెందు తున్నదని శ్రీ రాజమల్లు పేర్కొన్నారు.

ఆహారవస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండవలసిందని ప్రభుత్వ పర్యాటక మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆహారవస్తువులు కల్తీ జరిగినట్లు ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయవలసినదిగా ప్రజలను ఆయన కోరారు.

ఆహార వస్తువులు, ఔషధాల కల్తీలను గురించిన నిర్దిష్టమైన కేసులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. వాటిలో నూనెల కల్తీ చేస్తున్న రెండు నూనె మిల్లులపై ఇటీవల సమాలంలో దాడిచేసి పట్టుకోవడం జరిగిందనీ, అంటువల్ల ఆ నూనెల విక్రయం జరుగకుండా నిలోధించబడినాయని ఆయన తెలిపారు. కల్తీనూనెల వాడకంవల్ల ప్రజల ఆరోగ్యం పరిపరివిధాల చెడిపోయే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. వేరుశనగ, కుసుమ, నువ్వుల నూనెలలో బ్రహ్మదండి, పిచ్చికుసుమ గింజల నూనె కలపడం జరుగుతున్నదని ఈ కల్తీని సాధారణంగా పసిగట్టడం కష్టమనీ శ్రీ రాజమల్లు చెప్పారు.

కల్తీ నూనెలు వాడడంవల్ల ప్రజలు అనేక తీవ్ర వ్యాధులకు గురి అవుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కల్తీనూనె 10,20 రోజులు వాడితే అన్నహితవు పోతుందనీ, ఎక్కువమందికి జ్వరాలు వస్తున్నాయని ఆయన అన్నారు. కొంతమందికి విరేచనాలు, అజీర్తి తోవ్యాధులు మొదలవుతున్నా యన్నారు.

—:o:—

హైద్రాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ రూపం

వావిలాల సూచనలు

విజయవాడ, జనవరి 6 : హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు హర్షదాయకమైన సూచన అని మాజీ శాసన సభ్యుడు, ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

ఢిల్లీ విశ్వ విద్యాలయంవలె సమాఖ్య పద్ధతిలోగాని, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం వలె ఏకీకృత (యూనిటరీ) పద్ధతిలోగాని ఈ కొత్త విశ్వవిద్యాలయం వుండాలని ఆయన హైదరాబాద్‌లో కేంద్రవిశ్వ విదాలయం ఏర్పాటు వ్యవహారాల సంప్రదింపుకి సమర్పించిన వినతి పత్రంలో సూచించారు.

వరంగల్‌లోనిపోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని విశ్వవిద్యాలయం చేయాలని, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఆవరణలోని కళాశాలలు, తెలంగాణాలోని కళాశాలతో కలిపి నిర్వహించాలని ఆయన అన్నారు. జంటనగరాలలోని యితర కళాశాలన్నింటినీ కొత్తగా నెలకొల్పే కేంద్ర విశ్వవిద్యాలయం అధికార పరిధికింద తీసుకురావాలని ఆయన కోరారు.

—:o:—

చైనాలో 5 కోట్ల టన్నుల నూనె ఉత్పత్తి

టోక్యో, జనవరి 6 : చైనాలో పోయిన సంవత్సరం 5 కోట్ల టన్నుల నూనె ఉత్పత్తి అయినట్లు ప్రధాని చౌ ఎన్ లై ప్రకటించారు. చైనాలో నూనె ఉత్పత్తిపై పాశ్చాత్య దేశాలు వేసిన అంచనా కంటే యీ మొత్తం చాలా ఎక్కువ అని జపాన్ పీకింగ్ నుండి పంపిన వార్త వలన తెలుస్తున్నది.

జపాన్ ప్రధాన వార్తాపత్రిక అసాయి షింబన్ విశేషరీ యీ వార్త సంపుతూ జపాన్ విదేశాంగమంత్రికి చైనా పెట్రోలు ఉత్పత్తి గురించి పెకింగ్‌లో చైనా ప్రధాని తెలియజేశారని పేర్కొన్నారు. పాశ్చాత్య నిపుణులు చైనాలో 3 లేక నాలుగు కోట్ల టన్నుల నూనె ఉత్పత్తి అవుతున్నట్లు అంచనా వేశారు.

మైత్రీ పూర్వకంగా ప్రాంతీయ వివాదాల పరిష్కారం: రాష్ట్రపతి హితవు

మద్రాసు, జనవరి 6: రాష్ట్రాలు తమ ప్రాంతీయ వివాదాలను మైత్రి పూర్వకమైన చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనీ లేనిచో దేశానికి చెరుపు సంక్రమించగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉద్బోధించారు.

ఇక్కడ కాస్మోపాలిటన్ క్లబ్ తన రజతోత్సవాలలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, ప్రాంతీయ వివాదాల కారణంగా రైళ్లు, బస్సులు, భవనాలు తగుల పెట్టడం వట్ల బాధను వ్యక్తం చేస్తూ మనం మన ఆస్తులనే తగుల పెట్టుకొంటున్నామన్నారు.

ప్రజలు విజ్ఞతతో వ్యవహరించగలరని, అందరికీ సంతృప్తికరమైన విధంగా మైత్రి పూర్వకంగా ఈ చిన్న వివాదాల పరిష్కారం దాగలదనితాను ఆశిస్తున్నానని శ్రీ గిరి అన్నారు.

ప్రభుత్వ కృషికి ప్రజల సహకారం

మద్రాసు, జనవరి 6 : ప్రతి పౌరునికీ మంచి జీవన ఆధారాన్ని కల్పించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో, సహకరించవలసిన దిగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ కాస్మోపాలిటన్ క్లబ్ శత జయంత్యుత్సవాలలో ఆయన మాట్లాడుతూ, సమాజ సేవకు పరిమితులు, అవరోధాలు లేవని, క్లబ్‌లు తమ మామూలు కార్యక్రమాలను విఘాతం లేకుండా గ్రామీణ వంటి సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించవచ్చునని అన్నారు. బీదవారికి ఉచిత వైద్య సహాయం కల్పించడం, ప్రజలకు స్వయం ఉపాధిల్పనకు వీలుగా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలను వీరు చేపట్టవచ్చునని ఆయన చెప్పారు.

మంచి పేరు ప్రతిష్టలు గల సంస్థలు సామాన్య సమాజపుడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారములో కృషి చేయడం, సూతనోత్తేజాన్ని, సేవాభావాన్ని కల్పించి, ఉత్తమ సమాజ నిర్మాణానికి అనువయిన పరిస్థితులు కల్పించడంలో తోడ్పడగలదని ఆయన అన్నారు.

తమిళ సంస్కృతిని ఆయన ప్రసంగిస్తూ, అంతర్జాతీయ ప్రతిపత్తిగల భారతీయ భాష తమిళం ఒక్కటేనని, మద్రాసు ఆ విధంగా నిజమైన కాస్మోపాలిటన్ క్లబ్‌కు అదర్శ నిలయమయిందని అన్నారు.

—:o:—

తెలంగాణా పట్ల ప్రభుత్వ పక్షపాతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకమాసంలోగానే ప్రభుత్వం తెలంగాణా ప్రాంత పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్లు ఆంధ్రసేన వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ శ్రీనివాస్ జాజిరెడ్డి తెలిపారు.

ప్రజలు సంతృప్తితో వ్యవహరించగలరని, అందరికీ సంతృప్తికరమైన విధంగా మైత్రి పూర్వకంగా ఈ చిన్న వివాదాల పరిష్కారం దాగలదనితాను ఆశిస్తున్నానని శ్రీ గిరి అన్నారు.

ప్రభుత్వ కృషికి ప్రజల సహకారం

మద్రాసు, జనవరి 6 : ప్రతి పౌరునికీ మంచి జీవన ఆధారాన్ని కల్పించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో, సహకరించవలసిన దిగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ కాస్మోపాలిటన్ క్లబ్ శత జయంత్యుత్సవాలలో ఆయన మాట్లాడుతూ, సమాజ సేవకు పరిమితులు, అవరోధాలు లేవని, క్లబ్‌లు తమ మామూలు కార్యక్రమాలను విఘాతం లేకుండా గ్రామీణ వంటి సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించవచ్చునని అన్నారు. బీదవారికి ఉచిత వైద్య సహాయం కల్పించడం, ప్రజలకు స్వయం ఉపాధిల్పనకు వీలుగా శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేయటం వంటి కార్యక్రమాలను వీరు చేపట్టవచ్చునని ఆయన చెప్పారు.

మంచి పేరు ప్రతిష్టలు గల సంస్థలు సామాన్య సమాజపుడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారములో కృషి చేయడం, సూతనోత్తేజాన్ని, సేవాభావాన్ని కల్పించి, ఉత్తమ సమాజ నిర్మాణానికి అనువయిన పరిస్థితులు కల్పించడంలో తోడ్పడగలదని ఆయన అన్నారు.

తమిళ సంస్కృతిని ఆయన ప్రసంగిస్తూ, అంతర్జాతీయ ప్రతిపత్తిగల భారతీయ భాష తమిళం ఒక్కటేనని, మద్రాసు ఆ విధంగా నిజమైన కాస్మోపాలిటన్ క్లబ్‌కు అదర్శ నిలయమయిందని అన్నారు.

—:o:—

శ్రీ సి. ఎన్. శాస్త్రి

న్యూఢిల్లీ, జనవరి 6: శ్రీ సి. ఎన్. శాస్త్రి మళ్ళీ న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీ ఎ. పి. రామారావు స్థానంలో ఆయన నియమితులయ్యారు.

రాజధానిలోని రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది శ్రీ శాస్త్రికి ఘనస్వాగతం పలికారు.

ప్రాంతీయ సంఘాల ఏర్పాటుపై శాసన మండలి సభ్యుని విమర్శ

కర్నూలు, జనవరి 6 : డబ్బుకు సంబంధించిన అంశాలు తెలుపకుండాను, ప్రణాళికా లక్ష్యాలు వివరించకుండాను ప్రణాళిక, అభివృద్ధి బోర్డుల ప్రాంతీయ సంఘాల అధ్యక్షులకు క్యాబినెట్ హోదా ఉంటుందనటంవల్ల ప్రయోజనం లేదని శాసనమండలి సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి వివరించారు. అదు సూత్రాల పథకం సందర్భంగా పేర్కొన్న కేంద్ర సహాయం ఇంతవరకు తెలియరాలేదన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పథకాలు పూర్తి అవసరమయిన సహాయం కేంద్రం చేయాలన్నారు. కృష్ణా జలాలనుంచి రాయలసీమకు తగిన నీరు లేనికోవడం, ఖనిజ సంపదల పరిశీలన, జల విద్యుత్ పథకాల పూర్తి పరిశీలన రాయలసీమ బోర్డు జరుగు చేయాలన్నారు.

ప్రాంతీయ అభివృద్ధి సంఘాలన్నింటిలోను జిల్లా కలెక్టరులను, జిల్లా పరిషత్ అధ్యక్షులను సభ్యులుగా ఉంచాలన్నారు.

(స్వ. వి.)

హైదరాబాద్, జనవరి 6 : వారానికి అయిదులోజుల పని, రోజూ ఒకగంట అదనపు పని పథకానికి ఇ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్ సమర్థిస్తూ ఒక ప్రకటన చేశారు.

కర్నూలు పట్టణ ప్రభుత్వ పక్షపాతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకమాసంలోగానే ప్రభుత్వం తెలంగాణా ప్రాంత పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్లు ఆంధ్రసేన వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ శ్రీనివాస్ జాజిరెడ్డి తెలిపారు. కృష్ణా జలాలనుంచి రాయలసీమకు తగిన నీరు లేనికోవడం, ఖనిజ సంపదల పరిశీలన, జల విద్యుత్ పథకాల పూర్తి పరిశీలన రాయలసీమ బోర్డు జరుగు చేయాలన్నారు. కృష్ణా జలాలనుంచి రాయలసీమకు తగిన నీరు లేనికోవడం, ఖనిజ సంపదల పరిశీలన, జల విద్యుత్ పథకాల పూర్తి పరిశీలన రాయలసీమ బోర్డు జరుగు చేయాలన్నారు.

డీసిల్ ఇంజన్ల స్థానంలో స్టీమ్ ఇంజన్లు: చమురు కొరత దృష్ట్యా రైల్వే నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6 : చమురు సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రయత్నం దృష్ట్యా రైల్వేలు డీసిల్ ఇంజనుల స్థానంలో స్టీమ్ ఇంజన్లు అధికంగా ప్రవేశ పెట్టేందుకు పథకాలు రూపొందించింది.

దేశంలోకి దిగుమతి అయ్యే చమురులో 8 శాతం మాత్రమే రైల్వేలు ఇప్పుడు వినియోగిస్తున్నందున, చమురు వినియోగం రోజురోజుకూ కంటె తమకు ప్రాధాన్యమివ్వాలని రైల్వేలు కోరాయి. దేశంలో అధికంగా ప్రయాణికులు, వస్తువులరవాణా నిరాటంకంగా రైల్వేలే కనుక, చమురు వినియోగంలో వీటికి మొదటి ప్రాధాన్యమివ్వాలని రైల్వేశాఖ కోరింది.

ధరల పెరుగుదల దృష్ట్యా పెట్రోలియం దిగుమతులు బాగా తగ్గించివేసే పక్షంలో రైల్వేలు డీసిల్ ఇంజన్లకు మారుగా అధికంగా స్టీమ్ ఇంజన్లు వాడాలని తలపెట్టాయి.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, అత్యవసర ప్రాతిపదికపై వస్తువుల రవాణాకు డీసిల్ ఇంజన్లు చాలా అవసరమని గుర్తించినప్పటికీ, చమురు సంక్షోభం దృష్ట్యా, వారణాసిలోని రైల్ ఇంజన్ల తయారీ కర్మాగారంలో ప్రస్తుతం ఉన్న 100 డీసిల్ ఇంజన్ల ఉత్పత్తి అష్టకష్టాలు అగ్గించే విషయం పరిశీలిస్తున్నారు. అయితే ఇంకా దీనిపై నిర్ణయం తీసుకోలేదు. రైల్వేలకు ఇటీవల ప్రపంచ బ్యాంకులు మంజూరు చేసిన 8 కోట్ల డాలర్ల బుణంలో 2 కోట్ల డాలర్లు డీసిల్ ఇంజన్ల తయారీకి కాకపోతే సరకులు అనుసరించడంలో దిగుమతి చేసుకోడానికి వీలౌతాయంటారు.

అయితే నిర్వహణలో జరిగిన రైలు మార్గాలలో తప్ప, మిగతా చోట్ల డీసిల్ ఇంజన్ల స్థానంలో అధికంగా స్టీమ్ ఇంజన్లు ప్రవేశపెట్టాలని రైల్వేలు నిర్ణయించాయి. విద్యుదీకరణ జరిగిన ప్రాంతాలలో రైళ్లకు విద్యుత్ శక్తులకే రైల్వేలు స్వంత థర్మల్ విద్యుత్ కర్మాగారాలు నెలకొల్పుతున్నవి.

బొంబాయిలో గుంపుపై బాష్పవాయువు ప్రయోగం

బొంబాయి, జనవరి 6: నేటి మధ్యాహ్నం జరిగిన బొంబాయిలోని వార్లీలో రాళ్ళదాడిని నివారించడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

రాడికల్ కార్మిక కారణంగా పరిసర వర్గాలు బయటి ఎక్కడ రాళ్ళు రువ్వుకున్నట్లు పోలీసులు చెప్పారు.

కరుణానిధి రాజీనామా చేయాలి: మనోహరన్ ప్రకటన

మద్రాసు, జనవరి 6 : తమిళనాడు ముఖ్యమంత్రిపైన, ఆయన మంత్రివర్గ సహచరులపైన సమాగల అవినీతి ఆరోపణల దృష్ట్యా మంత్రివర్గం రాజీనామా చేయాలని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ కె. మనోహరన్ నిన్న గట్టిగా కోరారు.

ఇటీవల జరిగిన సమావేశంలో గల తీరుబడిన్ యూనిట్‌లో అన్నా డి. ఎం. కె. పార్టీ తొలి రాజకీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలో ప్రతివారూ మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతున్నట్లు శ్రీ మనోహరన్ అన్నారు.

తమిళనాడు వ్యవసాయ మంత్రి శ్రీ అదిత్తనార్ యిటీవల ఒక ప్రకటనలో తమిళనాడు పేర్చాలును కోరారనీ, ఆయనను దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయాలని శ్రీ మనోహరన్ అన్నారు!

—:o:—

చెంగల్పూరు, జనవరి 6 : కర్నాటక ప్రభుత్వం తన ఉద్యోగుల జీతాల సమస్య పరిశీలనకు మరొక వేతన సంఘాన్ని నియమించాలని ఆలోచిస్తున్నట్టు రాష్ట్ర ఆర్థిక మంత్రి చెప్పారు.

లోకో సిబ్బందికి మంత్రి హామీల అమలు : రైల్వే బోర్డు అధ్యక్షునివివరణ

న్యూఢిల్లీ, జనవరి 6 : లోకో సిబ్బంది గత ఆగస్టులోను, డిశంబరులోను సమ్మె విరమించకపూర్వం అరెస్టయిన లోకో సిబ్బంది సందర్భిని విడుదల చేయటం గురించి రైల్వే మంత్రి శ్రీ మిశ్రా యిచ్చిన హామీలన్నింటినీ రైల్వే బోర్డు అమలుపరచిందని బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎన్. జరి నిన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

సస్పెండ్ చేయబడిన 56 మంది లోకో ఉద్యోగులను తిరిగి పనిలోకి తీసుక

షరతులులేని రాష్ట్రం ఉండాలి

జి. వి. కొండయ్య విమర్శ

వెల్లూరు, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగాలేదని ఆరు సూత్రాల పథకమే వివరిస్తున్నదని జై ఆంధ్ర ఫ్రంటు ఉపాధ్యక్షుడు శ్రీ జి. వి. కొండయ్య చెప్పారు. ఇతర రాష్ట్రాల వలె షరతులులేకుండా ఎందుకు ఉండరాదన్నారు. హైదరాబాద్‌లోనే కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఎందుకు నెలకొల్పాలని, గుంటూరులోగాని ఆంధ్రలో మరెచ్చటనయినా గాని ఎందుకు నెలకొల్పరాదన్నారు. గుంటూరులోని పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి డబ్బు లేదంటున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. అంటే జనగారాలకు కోట్లకొలది రూపాయలు వెచ్చిస్తూన్నారని విమర్శించారు. వంచన చేసే కాంగ్రెసువారి ద్వారా ఆంధ్ర భవిష్యత్తు తెబ్బతింటున్నదన్నారు. మరిన్ని సంఘాలు, కార్పొరేషనులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతిభావన సభ్యునికి, శాసన మండలి సభ్యునికి ఏదో ఒక హోదా, ఆర్థిక ప్రయోజనంకలుగుతున్నదన్నారు. విభజనను కోరుతూ జైఆంధ్ర ఫ్రంటువారు పెద్ద ప్రదర్శన జరుపుతారు.

న్యూఢిల్లీ, జనవరి 6 : కృష్ణా నదీ జలాల వివాదంపై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రదేశ్‌కు బాగా వ్యతిరేకంగాను, మహారాష్ట్రకు బాగా అనుకూలంగాను ఉన్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. నారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కృష్ణలో మిగులు నీరుగా ఉండే 260 శ.కో.ఘ. అడుగులను, మహారాష్ట్రకు165, కర్నాటకకు 95 శ.కో.ఘ. అడుగులు పంచి ఈ ట్రిబ్యునల్ ఆంధ్రకు తీరని అన్యాయం చేసిందని ఆయన అన్నారు.

కృష్ణా జలాల పంపిణీపై టిబ్యునల్ తీర్పు:

శ్రీ భవానీప్రసాద్ విమర్శ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : కృష్ణా నదీ జలాల వివాదంపై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయిక ఆర్థిక వ్యవస్థకి పెద్ద విఘాతమనీ, అంచేత, అన్ని అంశాలలోనూ, అది కచ్చితంగా, దారుణమైన లోపాలతో కూడి ఉన్నదనీ, ప్రతి సమితి చైర్మన్, ఎ. పి. సి. సి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. భవానీప్రసాద్ పేర్కొన్నారు.

వేడిచుట ఒక ప్రకటనలో శ్రీ భవానీప్రసాద్ పై విధంగా విమర్శించి యింకా ఇలా అన్నారు :

జాతి యావత్ ప్రయోజనపై దృష్టిలో ఉంచుకొనకుండాను, అంతర్ రాష్ట్ర నదీ జలాల పంపిణీకి, అంతర్జాతీయ సూత్రాలకి విరుద్ధంగానూ యీ తీర్పు ఉన్నది. ట్రిబ్యునల్ ఇచ్చిన యీ తీర్పు వివాదంలోని వివిధ పార్టీలు తప్పనిసరిగా శిరసావహించవలసి ఉండటం దురదృష్టకరమైన విషయం.

లభ్యం అయే నీటిని అత్యంత ఉత్తమమైన పద్ధతిలో వినియోగించే మార్గాలను గురించి అన్వేషించుటకు, పెద్దలైన ఇంజినీర్లు, ఇతర మేధావంతుల సహకారాన్ని ఏర్పరచవలసిందని శ్రీ భవానీప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆధారపడదగిన నీరు 75 శాతం అనటమే ప్రధాన లోపం

కృష్ణలో ఆధారపడదగిన నీరు, కోయ్నా కమిటీ అంగీకరించినట్లుగా 86 శాతం అని కాకుండా ట్రిబ్యునల్ 75 శాతంగా అంచనా వేయటం వలన, లభ్యం అయే నీరు హెచ్చు వరిణామంలో ఉంటుందని భారత ప్రభుత్వం కాగితంపై చూపటానికి మాత్రం వీలిస్తున్నదనీ, వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ వంతునచ్చే వరకు, యీ లెక్కన కర్ణాటక మహారాష్ట్రలకు నిర్మించబడానికి అనుమతించిన ప్రాజెక్టులుఆ రాష్ట్రాలు కట్టటం సాగించి నీటిని వినియోగించుకొన్నాక ఆంధ్రప్రదేశ్‌కు ఏమీ నీరు ఎక్కువగా మిగులదనీ, కేటాయింపున 800 శతకోటి ఘనపుటడుగులు కేవల మృగతృష్ణగా మిగిలి పోతుందనీ శ్రీ భవానీప్రసాద్ విమర్శించారు.

నాగార్జునసాగర్ రెండవ దశ వదులుకోవలసిన స్థితి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ వదిలివేయవలసి వస్తుంది. దీని ఫలితం, కందుకూరు , పాదిలి, ఆత్మకూరు, ఉదయగిరి తాలూకాలకు దర్శి తాలూకాలో చాలా భాగానికి, యీ పథకం వల్ల ఎట్టి ప్రయోజనం వుండదు. ఎడమ పక్క కాల్వ ముసేరు నదికిఆవలివైపు పోదు. తిరువూరుతాలూకాకు, దానికి పడమర వైపు ప్రాంతాలలో ఖమ్మం జిల్లాలోని భాగాలకూ, నాగార్జునసాగర్ వలన ఎట్టి ప్రయోజనం వుండదు. ఇంతటి బ్రహ్మాండమైన ప్రాజెక్టు వినోద పర్యాటకులకి చూపించేదుకు తప్ప, ఆహారోత్పత్తి తక్కువ వ్యయంతో జరగటానికి వీలూ ఉపకరించదు. రాష్ట్రానికి గల బాణభారానికి యింది ఒక చిహ్నంగా మాత్రం ఉపకరిస్తుందని ఆయన విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌కు 898 శతకోటి ఘనపుటడుగుల నీరు కావలసివుండగా 800 శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమే కేటాయించటం కూడా, శోచనీయమైన విషయమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణానదీ లోయ ప్రాంతంలో 70 లక్షల ఎకరాల భూమి సేద్య యోగ్యమైనదని వుండగా, యింత తక్కువ జలాన్ని యీ రాష్ట్రానికి కేటాయించటం కేవలం యీ రాష్ట్రానికే కాదు, యావద్భారతానికే నష్టకరం అని, ఆయన తమ ప్రకటనలో విమర్శించారు.

ఆర్థికంగా చూస్తే, నీటిపారుదలకి ఎకరానికి, నది ఎగువ ప్రాంతాల్లో అయే ఖర్చు కంటే, దిగువ ప్రాంతాల్లో అయే ఖర్చు తక్కువగా వుంటుంది అని కూడా ఆయన అన్నారు.

ఒరిస్సాలో ప్రగతి పార్టీ సీట్ల కేటాయింపులు

భువనేశ్వర్, జనవరి 6 : ఒరిస్సా శాసన సభలో గల 147 స్థానాలలో ప్రగతిపార్టీలో గల స్వతంత్రపార్టీకి 53 స్థానాలు, ఉత్కళ కాంగ్రెసుకు 85 స్థానాలు కేటాయించినట్లు ప్రగతిపార్టీ అధ్యక్షుడు శ్రీ బిజుపట్నాయక్ నిన్న ప్రకటించారు. ఒరిస్సాలో శాసన సభకు ఫిబ్రవరి 24వ తేదీన ఎన్నికలు జరిగాయి. ప్రగతి పార్టీలో మూడవ పక్షం అయిన ఎస్. ఎస్. పి.కి రెండు లేక మూడు స్థానాలు, ఒక స్థానం ఒక యిండిపెండెంటు అభ్యర్థికి కేటాయిస్తారు. మిగిలిన 5 స్థానాలను ప్రధాన పక్షాలు పంచుకుంటాయి.

మార్క్సిస్టు, సోషలిస్టు పార్టీలు పోటీ చేసేస్థానాలలో కాంగ్రెసు అభ్యర్థుల వోటు మీకి కూడ ప్రగతి పార్టీ కృషి చేస్తుందని శ్రీ పట్నాయక్ అన్నారు.

శ్రీ పట్నాయక్ రాజనగర్ నియోజక వర్గం నుండి, శ్రీహరేకృష్ణమెహతాబ్ భువనేశ్వర్ నుండి పోటీ చేస్తున్నారు. ఆనవరైతే వారు రెండవ స్థానం నుండి కూడా పోటీ చేస్తారు.

తాడేపల్లిగూడెంలో ఉచిత నేత్రవైద్య శిబిరం

తాడేపల్లిగూడెం, జనవరి 6 : లయన్సు క్లబ్‌వారి ఆధ్వర్యాన ఏర్పాటయిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి నిన్న ప్రారంభోత్సవము చేశారు. డాక్టర్ నూతనరావు మరో 11 మంది ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీ సుబ్బారాయుడు డాక్టర్ సుబ్బిరెడ్డి గ్లూకోజు పాట్లాలను, ఔషధాలను బహూకరించారు. శ్రీ సి. హెచ్. ఎస్. మూర్తి రూ. 500 విరాళం ఇచ్చారు. శ్రీ బి. కె. గోయంకా ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. 500 మంది వైద్యం నిమిత్తము శిబిరానికి వచ్చారు. (స్వ.వి.)

---:o:---

ఆహార సంస్థలో నమ్మె నిషేధం

న్యూఢిల్లీ, జనవరి 6 : భారత ఆహార సంస్థలో సమ్మెలను మరో ఆరు నెలలపాటు నిషేధిస్తూ భారతప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు మొన్నటి నుంచి అమలులోకి వచ్చాయి.

---:o:---

తెనాలిలో రిలే నిరాహారదీక్షలు

తెనాలి, జనవరి 6 : జై ఆంధ్ర ఫ్రంట్ కార్యక్రమాన్ని ఆధ్వర్యాన శ్రీయుతులు మాదినేని వెంకటేశ్వర్లు, దావులూరిసోమశేఖరరావునిన్నఇక్కడ ఆరు సూత్రాల పథకం పట్ల నిరసనగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. (స్వ. వి.)

దేశంలో అశాంతికి ఆర్థిక అసమానతే మూల కారణం:

గుంటూరు సభలో న్యాయమూర్తి అల్లాడి కుప్పుస్వామి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 6 : వ్యాపారస్తులు, అన్నిరకాల వృత్తులవారు ఉన్నత నైతిక విలువలను పాటించాలని, ఒక వ్యక్తి వ్యాపారంవల్ల సమాజానికి లాభం సామాన్యమానవుని శ్రేయస్సుకు దెబ్బతగిలేదిగా వుండరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీఅల్లాడి కుప్పుస్వామి విన్నవించారు.

రోటరీ ఇంటర్నేషనల్ 315 జిల్లా మహాసభలో శ్రీ కుప్పుస్వామి ప్రసంగించారు. సంపన్నులు, బీదవారి మధ్య తీవ్రంగావున్న ఆర్థిక అసమానతలే ప్రస్తుతం దేశంలో నెలకొనివున్న అశాంతి, సంక్షోభాలకు మూలకారణమని ఆయన అన్నారు.

సంపన్నులు బీదవారిపట్ల సానుభూతితో వ్యవహరించి, వారికి అన్నివిధాలా తోడ్పడాలని వారు తమకాళ్ళపై నిలబడగలిగేటట్లు చేయాలని శ్రీ కుప్పుస్వామి అన్నారు.

విజ్ఞానవంతులైన ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడుదాంవారా, అన్నిరంగాలలోను దేశమంతటా వ్యాపించివున్న లంచీతిని, కల్తీ, అక్రమ నిల్వలను నిర్మూలించాలనీ శ్రీ కుప్పుస్వామి ఉద్బోధించారు.

నేటియువతరంవారు విధ్వంస కార్యకలాపాలకు తమశక్తిని వృధాచేయరాదని, వారు వివిధ సంఘసేవా కార్యక్రమాలు చేపట్టి, మంచిపౌరులుగా రూపొందాలని న్యాయమూర్తి హితవు చెప్పారు.

దారిద్ర్యనిర్మూలన సమస్య గురించి శ్రీ కుప్పుస్వామి ప్రస్తావిస్తూ, ప్రభుత్వంఒక్కటే బీదరికాన్ని పారద్రోలజాలదని, రోటరీక్లబ్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ దారిద్ర్య నిర్మూలనలో సహకరించాలని కోరారు. దేశంలో లక్షలాదిమంది వికలాంగులకు సహాయ పడడానికి రోటరీక్లబ్‌పూనుకొనాలని కూడా ఆయన సూచిస్తూ, "మానవసేవే మాధవసేవ" అన్న సూక్తిని పాటించాలన్నారు.

వివిధ ప్రాంతాల నుంచి సుమారు 700 మంది ప్రతినిధులు హాజరైన ఈ సభకు, రోటరీ జిల్లా గవర్నర్ శ్రీ వి. ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. రోటరీక్లబ్ సభ్యులు క్లబ్ కార్యక్రమాలలోను సమాజ కార్యకలాపాలలోను వర్తక, వాణిజ్య రంగాలలోను తమ నిర్వహణసామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ఉద్బోధించారు. రోటరీ ఉద్యమాన్ని దేశమంతటా వ్యాపింప చేయవలసిందిగా కూడా ఆయన సభ్యులను కోరారు.

రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షుని ప్రతినిధి శ్రీ బిబాయ్‌రత్నాకుల్ (బ్యాంకాక్) మాట్లాడుతూ, మానవాళి సంక్షేమం, అభ్యుదయానికై శాంతిని పరిరక్షించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

మాజీగవర్నర్ శ్రీమద్దిసుదర్శనం అతిథులకు స్వాగతం చెప్పారు. డాక్టర్. సి. హరినాథరావు రోటరీఇంటర్నేషనల్ అధ్యక్షునిని పరిచయం చేశారు. శ్రీ మద్ది జవహర్‌లాల్ జిల్లా రోటరీ గవర్నర్‌ను పరిచయం చేశారు

జిల్లారోటరీ మహాసభ కార్యదర్శి శ్రీ డి. ఆర్. సి. విజయ ప్రధాన అతిథి శ్రీ కుప్పుస్వామిని పరిచయం చేశారు.

1974– 75 సంవత్సరానికి కొత్త గవర్నర్ శ్రీ జి. ఎస్. కె. ఆర్య, 1975– 76 సంవత్సరానికి కొత్త గవర్నర్ శ్రీ ఆర్. సి. లవోతి, శ్రీ పి. వి. నరసింహారావు కూడా ప్రసంగించారు.

స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాలఆవరణలో సభలు జరిగాయి. గుంటూరు తూర్పు రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. సి. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ఈ మహాసభల సందర్భంగా "రోటరీ ప్రదర్శనం" కూడా ఏర్పాటైంది. రోటరీ నిబంధనలు, సూత్రాలపై చర్చ జరిగింది.

"ఫాక్స్ అండ్ స్ట్రైండ్" అనే చిన్న ఇంగ్లీషు నాటికను హైదరాబాద్ రోటరీ సభ్యులు ప్రదర్శించారు.

సభానంతరం శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ మిమిక్రీతోను, కుమారి గడ్డెల భరతనాట్య ప్రదర్శనంతోను సభికులకు ఆహ్లాదం కలిగించారు.

భారత్‌కు చమురు ఎగుమతి దేశాల సహాయం: ఫెనే హామీ

ఫిబ్రవరి 3న ఢిల్లీలో విద్యార్థి యువజన జాతీయ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6: విద్యార్థులూ, యువజనుల జాతీయ సమావేశం ఫిబ్రవరి 3 న న్యూఢిల్లీలో నిర్వహించబడుతుంది.

ఈ సమావేశాన్ని, అఖిలభారత కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేస్తున్నది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తదితర జాతీయ నాయకులు యీ యువజన సమావేశంలో మాట్లాడతారు.

కాంగ్రెసు పార్టీ సాంఘిక న్యాయం సాధించటానికి గాను చేపట్టే ముమ్మర కార్యక్రమాలన్నిటిలోను ప్రమేయం పెట్టుకొనవలసిందిగా 35 సంవత్సరాల వయస్సులోపు యువజనులందరికీ ప్రదేశ్ కాంగ్రెసుపనిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి యువజనులే కాక, అన్ని రంగాలలోనూ 35 ఏండ్ల లోపు యువజనులందరూ ఫిబ్రవరి 3 న ఢిల్లీలో జరిగే 'విద్యార్థి యువజన జాతీయ సమావేశం''లో పాల్గొనవలసిందని శ్రీ హయగ్రీవాచారి విజ్ఞప్తి చేశారు.

---:o:---

తాళ్ళపాకలో అన్నమాచార్య గ్రంథాలయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : వాగ్గేయకారుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య పేర ఆయన జన్మించిన కడప జిల్లాలోని తాళ్లపాకలో ఈ నెల 9న తేదీన గ్రంథాలయమును ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు, యు. పి. మాజీ గవర్నరు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభిస్తారు.

శ్రీ తాళ్లపాక అన్నమాచార్య కళాక్షేత్రం అధ్యక్షుడు శ్రీ బి. కమ్మరాజు ఈ విషయాన్ని వెల్లడిస్తూ, డాక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షులుగా యిటీవల ఏర్పాటయిన అన్నమాచార్య ట్రస్ట్ ఆ రోజు సమావేశం కాగలదన్నారు.

శ్రీ జి. రంగరాజు కన్వీనరుగా గ్రంథాలయ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

---:o:---

కొచ్చిన్, జనవరి 6 : రెండువుల లక్షల మంది మాజీ సైనికుల సముద్రరణకు ఇక్కడికి సమీపంలోని ట్రక్‌అకరాలో ఒక కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు.

జలంధర్‌లో వతీకలకు ప్రతి ఆదివారం సెలవు

జలంధర్, జనవరి 6 : న్యూస్‌ప్రింట్ కొరత మూలంగా జనవరి 13 నుంచి ప్రతి ఆదివారం సెలవు దినంగా పరిగణించాలని జలంధర్‌లోని మొత్తం 13 దినపత్రికలు నిర్ణయించాయి. దీని ప్రకారం ప్రతి ఆదివారంనాడు పత్రికల ప్రచురణ జరగదు.

---:o:---

ఆంధ్ర కలంకారీ నిపుణునికి జాతీయ యోగ్యతా పత్రం.

న్యూఢిల్లీ, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ సి. సుబ్రహ్మణ్యం అనే కళాకారునికి, కలంకారీ అద్దకం విషయంలో చూపిన పనితనానికిగాను జాతీయ యోగ్యతా పత్రం లభించింది.

దినఫలం

7–1–1974 సోమవారం

శక సం. 1895 పుష్యమాసం 17

మేషం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సహచరులతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్త లను వింటారు.

వృషభం : ముందుగా ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మిథునం : ఇది వరకు మీ కార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సాటి వారిలో గౌరవం అభివృద్ధి అవుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం : అన్ని వ్యవహారాల్లోను వ్యతిరేకత యేర్పడుతుంది. సహచరులతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆరోగ్యం బాగుండదు.

సింహం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

కన్య : అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

తుల : ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం : ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు.

ధనస్సు : ఇతరులతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

మకరం : ఈ దినం మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఆడంబరం కన్న వ్యయం చేస్తారు.

కుంభం : వ్యాపారంలో మీకున్న అవకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం : సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధు మిత్రులను కల్పుకోగలరు.

– మహేష్

ఎస్. ఎస్. పి. లో చీలిక వచ్చే సూచన:

బి. కె. డి. తో ఎన్నికల పొత్తు సమస్య పై

న్యూఢిల్లీ, జనవరి 6 : ఉత్తరప్రదేశ్‌లో బి. కె. డి.తోను, ముస్లిం మజ్లిస్‌తోను ఎన్నికల పొత్తు కుదుర్చుకునే సమస్యపై సోషలిస్టు పార్టీ అధికార నాయకత్వం తీసుకున్న నిర్ణయంపై పార్టీలో మీదాం తీవ్రతరమై చీలికకు దారితీసే సూచనలు కనిపిస్తున్నవి.

ఎస్. ఎస్. పి. సంయుక్త కార్యదర్శి శ్రీ రామశంకర్ కౌశిక్ ఈ ఎన్నికల పొత్తును వ్యతిరేకిస్తున్న డాక్టర్. ఎస్. ఎం. హాలీమ్, శ్రీ సతీష్ అగర్వాల్, డాక్టర్ దినేష్‌చంద్రకౌశిక్ లను పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపించి నిన్న సస్పెండ్ చేశారు.

వీరిపై క్రమశిక్షణ చర్య తీసుకునే విషయమై పార్టీ అధిష్టానవర్గం త్వరలో పరిశీలించగలదని ఆయన చెప్పారు.

యు. పి. ఎస్. ఎస్. పి.కి డాక్టర్. ఎస్. ఎం. హాలీమ్ ప్రధాన కార్యదర్శి. శ్రీ సతీష్ అగర్వాల్ కార్యదర్శి. వీరిని, డాక్టర్ దినేష్ చంద్రకౌశిక్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేశారు.

సోషలిస్టు పార్టీని బి. కె. డి.లో విలీనం చేయడానికి రామ్‌సేవక్‌యాదవ్ వర్గం ప్రయత్నిస్తున్నదని వీరు ఆరోపించారు.

తమ పార్టీ భాగల్పూర్ సమావేశంలో చేసిన తీర్మానం ప్రకారం బి. కె.డి., ముస్లిం మజ్లిస్‌లతో ఎన్నికల పొత్తు పెట్టుకోవాలని పార్టీ నిర్ణయించినదని శ్రీ రామశంకర్ కౌశిక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

లోక్‌సభ మధ్యంతర ఎన్నికల సందర్భంలో కూడా కాంగ్రెసు పార్టీ శ్రీమతి సరస్వతిఅమ్మాల్, శ్రీమతి బ్రజరాణిఖన్నాలను మరికొందరు సభ్యులను లోబరచుకొనడానికి ప్రయత్నించినదని అన్నారు.

ఎన్నికల పొత్తును వ్యతిరేకిస్తున్న వర్గానికి డాక్టర్ హాలీమ్, శ్రీ అగర్వాల్‌లు నాయకులు. వీరు మొన్న రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ రామ్‌సేవక్‌యాదవ్‌ను రాష్ట్రపార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ రామ్‌శరణ్‌దాస్‌లను పార్టీ సభ్యత్వం నుంచి ఆరుమాసాల వరకు సస్పెండ్ చేశారు.

సి. పి. ఐ. తో పొత్తు: ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

భువనేశ్వర్, జనవరి 6 : భారతకమ్యూనిస్టు పార్టీతో ఎన్నికల పొత్తు కుదుర్చుకోవాలని ఉత్కళప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం నిన్నిక్కడ నిర్ణయించింది. సి. పి. ఐ. తో ఈ విషయమై చర్చలు జరిపేందుకు శ్రీమతి నందినీశతపథి నాయకత్వాన అర్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయించడం కోసం రెండు మార్గదర్శక సూత్రాలతో ఒక పద్ధతిని రూపొందించారు.

ప్రగతిపార్టీ నాయకత్వాన గల అభివృద్ధి నిరోధక శక్తులపై ఒరిస్సా కాంగ్రెసు జరిపే రాజీ పోరాటాలలో చురుకుగా పాల్గొనడం అనేది అభ్యర్థుల నిర్ణయానికి ఒక సూత్రంగా పేర్కొన్నారు. 33 శాతం స్థానాలు యువకులకు యివ్వాలని కూడా ఎన్నికల సంఘం తీర్మానించింది.

పశ్చిమ ఐరోపా దేశాలకు భారత్‌నుంచి ఇనుప ఖనిజం

న్యూఢిల్లీ, జనవరి 6 : పశ్చిమ ఐరోపా దేశాలకు 15 లక్షల టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి భారత దేశం అర్హరు సంపాదించింది. దీనితో పశ్చిమ ఐరోపా వినియోగదేశం ఘనవిజయాన్ని సాధించింది. ఐరోపా ఆర్థిక వ్యవస్థలోని దేశాల ఉక్కు పరిశ్రమకు దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఇనుప ఖనిజాన్ని సరఫరా చేసే అవకాశం యిప్పుడు భారత్‌కు లభించినట్లయింది.

పశ్చిమ ఐరోపా దేశాలలో 1973లో ఉక్కు ఉత్పత్తి ఒక్కొక్కసారిగా పెరిగిపోయి, ఇనుప ఖనిజం నిల్వలు తగ్గిపోవడంతో భారతప్రభుత్వ యాజమాన్యంలోని ఖనిజాలు, లోహాల వాణిజ్య సంస్థ గత ఆగస్టు నెలలో ఆ దేశాలకు అయిదు లక్షల టన్నుల ఇనుపఖనిజాన్ని సకాలంలో అందజేసింది.

1975 నాటికి మంచి ధరకు 30 లక్షల టన్నుల ఇనుపఖనిజాన్ని పశ్చిమ ఐరోపాకు ఎగుమతి చేయగలమనుకొంటున్నారు.

---:o:---

దీర్ఘకాలికమయిన చమురు విధానం: జనసంఘ్ విజ్ఞప్తి

వారణాసి, జనవరి 6 : చమురును, రాజకీయంగా బ్లాక్‌మెయిలింగ్ చేసే ఆయుధంగా ఉపయోగించుకునే దేశాలను భారత్ ఖండించాలని, చమురు విషయంలో భారత ప్రభుత్వం తన సొంత దీర్ఘకాలికమైన విధానాన్ని రూపొందించుకోవాలని లఖీంపూర్‌లో భారతీయ జన సంఘం కేంద్ర కార్యవర్గం నిన్న విజ్ఞప్తి చేసింది.

పెట్రోలు కిటికీలపై కేంద్ర ప్రభుత్వం ఇటీవల విధించిన ఆంక్షలు సుంకాన్ని ఉపసంహరించుకోవాలని కూడా కార్యవర్గం కోరింది.

కార్యవర్గ సమావేశానంతరం పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ భాయిలాల్ విశారదతో మాట్లాడుతూ దీర్ఘకాలికమైన జాతీయ ఇంధనవిధానం లేకపోవడంవల్ల భారతదేశం ఒత్తిడులకు గురికావలసి వస్తోందని అన్నారు.

నతి నపల్లి అనుపతిలో పడకల సంఖ్య పెంపునకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని పడకల సంఖ్య ముప్పయికి పెంచాలని శాసన సభ్యుడు శ్రీ జి. వి. ఆంజనేయశర్మ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా రోగ శాఖామంత్రి శ్రీ కె. రాజమల్లుకు ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తూ, శ్రీ శర్మ, చాలా కాలంగా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని పడకల సంఖ్యను పెంచవలసిందిగా కోరుతున్నారనీ, ఈ విధంగా జిల్లా వైద్యశాఖాధికారి రాష్ట్ర వైద్యశాఖాధికారికి సిఫార్సు పంపడం కూడా జరిగిందనీ, ఇందు గురించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలని ఆయన అర్థించారు.

కర్నాటక ఎం. పి. లకు ప్రధాని దేశీయాంగమంత్రి సలహా

బిర్గి (బిజాపూరు జిల్లా), జనవరి 6 : ఇటీవల కన్నడిగుల వ్యతిరేక ఆందోళనలో జరిగిన మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలందుని కొల్హాపూర్, సాంగ్లి, మిరాజలను 7వతేదీన సందర్శించాలన్న సంకల్పాన్ని విరమించవలసిందని కర్నాటకకు చెందిన పార్లమెంటు సభ్యులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సలహా యిచ్చినట్లు తెలుస్తున్నది.

మహారాష్ట్ర– కర్నాటక సరిహద్దు వివాదాన్ని 'సాధ్యమైనంత త్వరగా' పరిష్కరించాలని తాము, దేశీయాంగమంత్రి చాలా శ్రద్ధతో వున్నామని కర్నాటకపార్లమెంట్ సభ్యులసంఘం కన్వీనర్ శ్రీ ఎస్. బి. పాటిల్‌కు పంపిన సందేశంలో ప్రధాని పేర్కొన్నారు.

ప్రధాని స్థాయి చేటు కార్యదర్శి ఒబెరాయ్‌లో తమకు ఈ సందేశం అందజేశారని, కర్నాటక పార్లమెంట్ సభ్యులకు ఆమె కోరికను తెలియజేస్తామని ప్రధానికి తాము హామీ యిచ్చామని శ్రీ పాటిల్ తెలిపారు.

మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాల సందర్శన సంకల్పాన్ని విరమించవలసిందని కోరుతూ దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ కూడా శ్రీపాటిల్‌కు టెలిగ్రాం పంపారు.

కల్తీ నేరాలకు అయిదేళ్ల కఠిన జైలు శిక్ష:

లోకూర్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, జనవరి 6 : ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే కల్తీనేరాలకు కనీస శిక్షగా అయిదేళ్ళ కఠిన కారాగార శిక్షతోపాటు రు. 5 వేల జరిమానా విధించాలని కేంద్రపాలన మండలి సలహా సంఘం నియమించిన న్యాయ ఉపసంఘం సిఫారసుచేసింది.

ఇతర కల్తీ నేరాలకు కనీసశిక్ష రెండేళ్ళ కఠినజైలు శిక్ష వుండాలని సిఫారసు చేసింది. ఈ నేరం తిరిగిచేస్తే శిక్షరెట్టింపు చేయాలని సూచించింది.

ఆహారకల్తీ నిరోధక చట్టం, అవుషధాల కల్తీనిరోధక చట్టాలలోని లోపాలను పరిశీలించి, వీటిని తొలగించడానికి మార్గాలు సూచించవలసిందిగా కోరుతూ జస్టిస్ బి. ఎన్. లోకూర్ అధ్యక్షతన ఈ న్యాయ ఉపసంఘం నియమించబడింది.

మునిసిపల్ కార్పొరేషన్లవున్న నగరాలలో మినహా మిగతా చోట్ల ఈ కల్తీనిరోధక చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే అమలు జరపాలని ఈ సంఘం సూచించింది.

ఆహారశాఖ ఇన్‌స్పెక్టర్లు పట్టుకున్న నమూనాలను 24 గంటలలోగా తనిఖీకి పంపాలని, తనిఖీ నివేదికను 15 రోజులలోగా అధికారులకు అందజేయాలని ఈ సంఘం సిఫార

వ్యాపారము

మీ విరామ సమయంలో శ్రేష్ఠమైన వస్త్రాలు మరియు సూటింగులకు ఆర్డర్లు పొంది నెలకు రు. 1000 — లేక అంతకు పైన సంపాదించండి. ఉచిత శాంపిల్సుకు వ్రాయండి.
Saroj Textile Mills, Ludhiana.

హోమియోపతి

హైదరాబాదులో మెడిసిన్ వైద్య విధానముపై తెలుగులో మరియు ఆంగ్లములో పోస్టల్ ట్యూషన్ ఉపన్యాసములు. ప్రిస్పెక్టస్ కొరకు వ్రాయండి.
Indian Institute of Homoeopaths
Kumbakonam - T - 612001.

రూ 15/- లోపే రేడియో

మా నావల్ స్కిన్ క్రింద మీరు బ్యాటరీ సెల్సుతో పనిచేసే పాకెట్ ట్రాన్సిస్టర్ పొందవచ్చును. పార్టులు జపాన్ లో తయారుచేయబడినవి. వార్తలు, సంగీతం వినండి. ప్రసంచలో ఎక్కడైనను స్థానికంగా పోస్టేజి రు. 3/—వి.పి.పి పార్సిల్కు ఖర్చవుతుంది. ఆమె దింపబడక పోతే ధర తిరిగి చెల్లించబడుతుంది. ఇంగ్లీషులో వ్రాయండి.
BUNTY RADIOS (B-23)
DURIGANA, AMRITSAR

అముదాలవలస కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ - అముదాలవలస

స్థ్రీ మార్కెట్ పంచదార అమ్మకమునకు టెండరు

1973—74 ఉత్పత్తికి సంబంధించి డి— 30 గ్రేడు పంచదార 1310 క్వింటాల్స్ కొనుగోలు చేయుటకుగాను 'హోల్సేల్ షుగర్ వ్యాపారము' చేయుటకు లైసెన్సు గల డీలర్ల నుండి సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకపు దారునికి 9 జనవరి 1974 తేది సా. 4 గంటలలోగా అందునట్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా. 5.30 గంటలకు హాజరయిన టెండరర్ల సమక్షములో తెరవబడును. ఫ్యాక్టరీ నిర్దేశించిన షరతులు, నిబంధనలకు లోబడి అమ్మకము జరగునట్లు చేయబడును.

టెండరు ఫారములు, అమ్మకమునకు సంబంధించిన షరతులు, నిబంధనలను సెట్టు ఒకటికి రు. 2—00 వంతున తెల్లించి ఫ్యాక్టరీ ఆఫీసులో పని సమయములలో పొందవచ్చును.

(సం) ఎల్. సత్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టరు.

ఆంధ్ర పచిత్ర వారపత్రిక చదవండి!

ప్రకటన

శ్రీ వెంకటకృష్ణ కుసుమపూరవాడ ఫైనాన్స్ కార్పొరేషన్, చీరాల, 20వ డ్రా ఫలితములు
53 కొరిటాల కోటయ్య, ఆనంతారం
325 ఉటుకూరి ప్రకాశరావు S/O వెంకటసుబ్బారావు.
568 జాలంటి అప్పారావు, నగరికల్లు.
711 రావూరి శ్రీరంగారావు, గోట్లకిట్టు.
1101 పాత్రెవు అండ్ కంపెనీ, విజయవాడ.

పేరు మార్పు

శ్రీ కూచిపూడి సామ్యుల్ కుమారుడను, 25 సం. లు వయసు గలిగి, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్, స్టేట్ డ్రగ్స్ లేబొరేటరీలో ఆఫీసుండరుగా పని చేస్తూ, ఎం. ఏ. 30, మంక్ పేట ప్రభుత్వ కాలనీ, హైదరాబాద్ నివసిస్తున్న కూచిపూడి ప్రసాదు అనబడే నేను ఇకపై నా పేరును కూచిపూడి సామ్యుల్ ప్రసాద్ గా వ్యవహరించగలను.
ఇట్లు, కూచిపూడి ప్రసాద్.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు No. DEN/GB/RJY/I/73 dt. 19-11-73 కు సవరణ

వివరాలు:— రాజమండ్రి నివాసంలో గోదావరి నదిపై రైల్ రోడ్డు వంతెన నిర్మాణము:—52KG 'R' FF రైల్సును వంతెన మీద 1 స్పాన్ పొడవు గల పానెల్సులోకి అల్యూమినోథెర్మిక్ ప్రాసెస్ ద్వారా వెల్డింగు చేయుట (300' స్పాన్లు 27, 150' స్పాను 1)

టెండర్లు స్వీకరించుటకు ఆఖరుతేదీని 31—1—74 వరకు పొడిగించబడినది. టెండర్లు అదేరోజు 3.30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు జారీ చేయుటకు చివరతేది ఖర్చున 29—1—74 వరకు, పోస్టు ద్వారా 25—1—74 వరకు పొడిగించబడినది. ఇర నిబంధనలలో మార్పు లేదు.

డివిజనల్ ఇంజినీర్,
కన్స్ట్రక్షన్, గోదావరిబ్రిడ్జి, రాజమండ్రి.

విజయనగరం ప్రాంతంలో మంచినీటి కరువు

విజయనగరం, జనవరి 6 : విజయనగరం దాని పరిసర ప్రాంతాలలో మంచినీటి కొరత ఏర్పడింది. బావులు, చెరువులు ఎండిపోతున్నాయి. మంచినీటి కోసం, పశువులు త్రాగడానికినీటి కోసం ప్రజలు చాలదూరం పోయి తెచ్చుకోవలసి వస్తున్నది. నెల్లిమర్ల రిజర్వాయరులో నీటిమట్టం చాల తక్కువగా ఉన్నది. వ్యవసాయ కూలీల పరిస్థితి చాల దుర్భరంగా ఉంది. పశువులను అయినకాడికి తెగనమ్ముకొని యితర ప్రాంతాలకు పోవడ కోసం కూలీలు వలస వెడుతున్నారని తెలుస్తున్నది.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి, శాసనసభ్యుడు శ్రీ ఎ. అప్పన్నదొర, పత్రికా విలేకరులు దాదన్నపేట, జమ్ము, నారాయణపురం గ్రామాలను సందర్శించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. దూర ప్రాంతాలనుండి మంచినీటిని రిక్షాలలను, బండ్లతోను తెస్తున్నారు.

———:o:———

ఉద్యోగులకు అద్దె కొనుగోలుపై ఇండ్లు

కర్నూలు, జనవరి 6 : జీతాల పెంపుదల ముఖ్యమంత్రి యిచ్చిన జవాబుతో ఏమీ కాదని, కేంద్ర ఆర్థిక సంఘం యిచ్చిన 114 కోట్ల రూపాయలనుండి యిచ్చారని ఆంధ్ర ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఇ. బి. రామకృష్ణరావు పేర్కొన్నారు. కరువుభత్యాన్ని పెంచడంతో నిరసనం చేయాలని కోరారు. ఉద్యోగుల స్వాధీనంలో గల ప్రభుత్వ భవనములను వారికి అద్దె కొనుగోలు ప్రాతిపదికపై కేటాయించాలని శ్రీ రామకృష్ణరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గృహనిర్మాణ సంస్థ ఏర్పాటు కావలన్నారు. లోటుదారి ఆర్థిక విధానం వల్ల ధరలు పెరుగుతున్నాయన్నారు. డబ్బు పైన కూడా పరిమితులు ఉండాలని కోరారు.

పట్టణ సంఘం అధ్యక్షుడు శ్రీ కరుణాకరన్ అధ్యక్షత వహించారు. జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. రాజారెడ్డి ప్రసంగించారు. శ్రీ రామకృష్ణరావుకు తిరిగి ఉద్యోగం యివ్వలేదని ఆయన అన్నారు. శ్రీ డి. ఎస్. నాయుడు, శ్రీ కాశీ విశ్వనాథం ప్రసంగించారు. శ్రీ నరసింహారావు వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

———:o:———

వరంగలు విద్యార్థుల కార్యాచరణ సంఘం

వరంగల్లు, జనవరి 6 : హనుమకొండ వరంగల్లు విద్యార్థి ప్రతినిధులు యిటీవల యిక్కడ సమావేశమై ఈ దిగువ వారితో కార్యాచరణ సంఘంను ఏర్పాటు చేసుకున్నారు. శ్రీ టి. నరసింగరావు అధ్యక్షులు, కుమారి కె. కళ్యాణి, ఎం. జయశ్రీ : ఉపాధ్యక్షులు, ఎల్. వి. ఎస్. ఆర్. కె. శర్మ ప్రధానకార్యదర్శి బి. అశోక్, ఎం. డి. మహమూద్ : సంయుక్త కార్యదర్శులు, డి. వెంకటేశ్వర్లు : కోశాధికారి ఆర్. రామచందర్ : ప్రధాన సలహాదారు, కె. మల్లేశ్, జి. సుధాకర్ : సలహాదారులు., రవ స్వామి, గణేశ్ సింగ్, ఎస్. వి. రేణుకాదేవి సారంగపాణి, శంభూదయాల్ సింగ్, సి. సారంగపాణి, డి. స్వామి, కె. కమల, టి. రాజేశ్వరరావు బి. వెంకటనారాయణ సభ్యులు.

——:o:——

వెనుకబడిన జాతుల అభివృద్ధికి కృషి

గిద్దలూరు, జనవరి 6 : గిద్దలూరు తాలూకా వెనుకబడిన జాతుల సమస్యా గౌరవాధ్యక్షులు శ్రీ కె. గురువయ్య ప్రసంగిస్తూ, గుండ్లమోటు ప్రాజెక్టువలకు సమీపంలోనున్న ఆడవినుండి ప్రత్యేకింపబడు భూములను వెనుకబడిన జాతులకిచ్చి సహకార క్షేత్రం ద్వారా ఆ జాతి అభివృద్ధి జరగాలనియు, ప్రాంతీయాభివృద్ధి బోర్డులో ప్రతి తాలూకా నుండి వెనుకబడిన జాతులకు ప్రాతినిధ్యమివ్వవలయునని సూచించారు. కార్యదర్శి శ్రీ తిరుపతయ్య ప్రసంగించును, ప్రభుత్వ శాఖాధిపతులకు యీ విషయమై ఎన్లి విజ్ఞప్తి పనలు పంపుకొన్నను యింతవరకు వానిపై తీసుకున్న చర్యలను గూర్చి తెలియకపోవుట శోచనీయమన్నారు. అధికారులు జాప్యము చేయకుండ పనులు నిర్వర్తించవలయునని విజ్ఞప్తి చేశారు.

———:o:———

వ్యభిచారనేరంకింద్ర 5 గురు స్త్రీలకు జరిమానా

పెద్దాపురం, జనవరి 6 : వ్యభిచార నిరోధక చట్టం క్రింద పెద్దాపురం డి. ఎస్. పి., శ్రీ ఇ. హనుమంతరావు యిక్కడ ఐదుగురు స్త్రీలను అరెస్టుచేసి కోర్టులో వారిని హాజరు పరచగా, స్థానిక జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ శ్రీ ఇ. రంకి శ్రీరామమూర్తి నిన్న ఒక్కొక్కరికి ఏభై రూపాయలు చొప్పున జరిమానా విధించారు.

గ్రామీణ అభివృద్ధి సర్వే కార్యక్రమం

మచిలీపట్నం, జనవరి 6 : కృష్ణా జిల్లాలో గ్రామీణ ఇంజనీరింగ్, ప్రణాళిక సర్వే కార్యక్రమంపై లూ నెం 2వ తేదీన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ సర్వే జరిపారు. జిల్లాలో 5 సర్వే బృందాలు పనిచేస్తున్నాయి. ఇవి యింత వరకు నందిగామ, నూజివీడు తాలూకాలలో సర్వే కార్యక్రమాన్ని జరిపాయి.

భద్రాచలంలో వైకుంఠ ద్వార దర్శన ఉత్సవం

హైదరాబాద్, జనవరి 6 : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములో వైకుంఠ ద్వార దర్శనం సందర్భమున దాదాపు 50 వేల మంది యాత్రికులు గోదావరిలో స్నానం చేసి శ్రీ సీతారామచంద్ర లక్ష్మణమూర్తులను దర్శనం చేసుకున్నారు. దర్శనం ఏర్పాట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ అల్లూరి మూర్తిరాజు కార్యనిర్వాహక ఉద్యోగి శ్రీ నాగిరెడ్డి, ఎన్. పి. శ్రీరామకృష్ణరావు ప్రభృతులు మంచ కట్టుదిట్టమైన ఏర్పాటులు చేశారు.

శ్రీరామచంద్రమూర్తికి దశావతార అలంకారములు విష్ణుపటాలతో ముగినినవి. మూడవ తేదీన గోదావరిలో లాంచీకి హంసరూపంలో అలంకారంచేసి సీతారామచంద్రమూర్తులను తెప్పోత్సవంలో వూరేగించారు. ఆ లాంచీ రంగురంగుల విద్యుద్దీపాలు అలంకరించి దేదీప్యమానంగా కనిపించేటట్లు చేశారు.

వేలాదియాత్రికులు ఆ దృశ్యాన్ని చూశారు. డిశంబరు ఆఖరు వారంలో దేవాదాయశాఖ మంత్రి రాజా సాగిసూర్యనారాయణరాజు భద్రాచలం రామదాసు ధ్యానమందిరంలో త్యాగరాజ సంస్మరణార్థంపై వాగ్గేయకారుల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాలలో శ్రీ నూకల చినసత్యనారాయణ, శ్రీ, బోలేటి వెంకటేశ్వర్లు, శ్రీ నోరి నాగభూషణం ప్రభృతులు పాల్గొన్నారు. ఆఖరు రోజున తెప్పోత్సవంలో తెప్పపై కుమారి శ్రీరంగగోపాలరత్నం గాత్రకచ్చేరి, విజయలక్ష్మి భరతనాట్యం జరిగినది.

దేవస్థానం సిబ్బంది, రెవెన్యూ, పోలీసు, ప్రజాలోగ్యశాఖాధికారులు, బాలభటులు సహకరించి యాత్రికులకు ఆసరాగా ఉన్నారు.

వైకుంఠ ఏకాదశినాడు ఉదయం 5 గంటలకు గరుడవాహనంపై శ్రీ రామచంద్రమూర్తి వేంచేసి దర్శనం ఇచ్చారు. పాలమండపంపై శ్రీ లక్ష్మణమూర్తి, పల్లకీలో సీతమ్మవారు వేంచేసివున్నారు. సరిగా అయిదు గంటలకు దేవతామూర్తుల దర్శనంతో మంగళహారతులతో దిక్కులు పిక్కటిల్లినవి. నాదస్వర విద్వాంసులు షేక్ హసన్, లాల్ సాహెబ్ ప్రభృతులు ఈ ఉత్సవంలో వూరేగింపులో పాల్గొన్నారు. చక్కగా అలంకరించిన ఏనుగు అంబారీ వూరేగింపుకు ముందు నడచినది.

డిశంబరోజు తెప్పోత్సవం సందర్భమున బాణాసంచాకాల్చారు.

———:o:———

బీహారు ఆర్థికమంత్రి

హైదరాబాద్, జనవరి 6 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును గ్రీస్ లాండ్స్ లో ఇవాళ బీహారు ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ దరోగాలాల్ కలుసుకున్నారు.

పంజాబ్ మంత్రి శ్రీమతి పరళప్రభాకర్ కూడా కలిశారు.

సాగర్ రైతులపై పెనాల్టీ రద్దు చేయాలి

నత్తైనపల్లి, జనవరి 6: నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులపై పెనాల్టీలు రద్దు చేయాలని కోరుతూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ దిగువ ప్రకటన గావిస్తున్నారు.

1955 లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభింపబడింది. 1966 నుంచి సాగుకు యిచ్చారు. రైతాంగం ముందుకు వచ్చి సాగు చేసేందుకు అవకాశం యివ్వబూనికి 1966 ఆగస్టు 20 న ప్రాజెక్టుల విభాగం 309 జి. ఓ. జారీ చేసి మెట్టలో వుండా మాగాణిలో వుండా అనే అనుమానం లేకుండా అందరు సాగుచేసి వరి వేయవలసిందిగా కేంద్రప్రభుత్వం కూడా ఆదేశించిందని ప్రోత్సహించారు. ప్రాజెక్టుకు నీరు యిచ్చిన మొదటి సంవత్సరం 3 లక్షల ఎకరాలు సాగుచేసిన ప్రాజెక్టు ప్రపంచంలో యిదే మొదటిది. నీటి తీరువా క్రమానుగతంగా అయిదు సంవత్సరాలలో పూర్తి చేస్తూ 11.11.67న రెవెన్యూ శాఖ 2092 జి. ఓ. జారీ చేశారు.

1966—67 నుండి నీటి తీరువా పై చేసిన పెనాల్టీలు రద్దు చేస్తూ 18.12.70న 1426 జి. ఓ. రెవెన్యూ శాఖ జారీ చేసి 1376 నుండి 1379 వరకు పెనాల్టీలు రద్దు చేశారు. ఇప్పుడు పెనాల్టీలు మూడు సంవత్సరాలని బకాయి తేల్చారు.

తాలూకా	పెనాల్టీ
నత్తైనపల్లి	8039527
నర్సారావుపేట	4450000
గుంటూరు	1250000
నందికొండ (2)	1050250
పల్నాడు	1050050

వరుసగా సర్వ సన్నాహాలు చేస్తున్నారు. అనేక విజ్ఞప్తులపై రెవెన్యూ శాఖ 3.7.73న 589 జి. ఓ. జారీ చేసి విధి లేక సాగు చేసిన భూములకు పెనాల్టీలు పూర్తిగా రద్దు చేయవలెనని ఆ పరిశీలన చేయవలెనని రిజిస్ట్రేషన్ అధికారులకు ఆదేశం యిచ్చింది. ఇది సరిగా జనాభంది సమయంలో వచ్చింది. అందుపై 8.7.73 న లవ్ నాటి అడ్వొకేట్ జనరల్ శ్రీ పి. ఎస్. సరిన్ కు దీని రద్దును కోరుతూ విజ్ఞప్తి చేశాం. దానిని పరిశీలన చేయటానికి ప్లీడింగు కమిషను సభ్యులు శ్రీ వెంకట్రామన్ కు పంపాం అన్నారు.

ఇంతలో ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఏర్పడింది. 12.12.73 న 20.12.73 న 25.12.73 న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారికి ఈ విషయం విజ్ఞప్తి చేశాం. రైతాంగం ఈ భారం భరించలేదు. 1966 లో భూములు చదును చేసుకొని వరి పండించమని ఆదేశంయిచ్చి యిపుడు చదునుచేసుకున్నభూములను వెనక చేయమంటే సాధ్యమా. విధిలేక చేసుకోవడమే కదా ఇపుడు. కావున ప్రభుత్వం రైతుల యిబ్బందులు గుర్తించి మూడు సంవత్సరాలుగా పెరిగి పోయి ఈ కోటిన్నర పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలి. కమీషన్ 3.7.73 న జారీ చేసిన జి. ఓ. ప్రకారం విధి లేక చేసిన భూములు అయిన తేలేంత వరకు అప్పుడల చేయాలి. రైతులు ఆందోళన చేసి ఈ పెనాల్టీల రద్దు సాధించక పోతే భారం ఎక్కువ అవుతుంది.

———:o:———

అహ్మదాబాద్, జనవరి 6: అహ్మదాబాద్ జవుళి కార్మికులకు తమకు 307.31 రూపాయల రికార్డుస్థాయి కరవుభత్యం లభిస్తుంది.

నిషా బృందం దాడులు

బియ్యం, ఎరువులు కిరోసిన్ స్వాధీనం

హైదరాబాద్, జనవరి 6 : నెల్లూరు జిల్లా నాయుడుపేటలో ఎరువుల దుకాణంపై నిషాబృందం తలవని తలంపుగా దాడిచేసి 330 బస్తాల ఎరువులు స్వాధీన పరచుకున్నారు. వివిధ ఉల్లంఘనల గుర్తించారు. పార్థసారథి శ్రీ కావడి పెంటారెడ్డిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేశారు.

విశాఖపట్నంలో పాయకరావుపేటలో నలభైవుల్లయ్య చౌకదుకాణం పై నిషాబృందం సిబ్బంది దాడి జరిపి వివిధ ఉల్లంఘనల కింద 58 క్వింటాళ్ళ బియ్యం, 2.28 క్వింటాళ్ళ పంచదార, 75 కిలోల గోధుమలు స్వాధీన పరచుకున్నారు. నలభై సత్యనారాయణను అరెస్టు చేసి కేసు పెట్టారు.

విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో రెండు కిరోసిన్ దుకాణాలపై నిషా బృందం తలవని తలంపుగా దాడిచేసి 1384 లీటరుల కిరోసిన్ స్వాధీన పరచుకున్నారు. వర్తకులు చక్కబడ్డారు, కట్టుబడి పనిచేయ జలను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

నెల్లూరు జిల్లా నరసాపురం ప్రాంతంలో అక్రమ రవాణా చేస్తున్న లారీని అటకాయించి నిషాబృందం 75 బస్తాల బియ్యంను స్వాధీనపరచుకున్నారు. నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి వారిపై కేసులు నమోదు చేశారు.

విజయనగరంలో జనరల్ స్టోర్సు యజమాని చేయబడవలసిన కిరోసిన్ బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తుండగా కట్టుకున్నారు. అరెస్టు చేశారు. 122 లీటరుల కిరోసిన్ ను స్వాధీన పరచుకున్నారు. కేసు నమోదు చేశారు.

వదేశ్ విద్యార్థి కాంగ్రెసు మహాసభలు

బందరు, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు సమావేశాలు బందరులో ఫిబ్రవరిలో నిర్వహించేందుకు, అభ్యర్థన సంఘాధ్యక్షులుగా శ్రీ చలమాలపాటి చంచలరావు, కార్యదర్శిగా శ్రీ డి. శివజిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

పట్టణ విద్యార్థి కాంగ్రెసు సర్వసభ్య సమావేశం శ్రీ చంచలరావు అధ్యక్షతక్రింద డిశంబరు 30న యిక్కడ జరిగింది.

మహాసభల తేదీలు, అభ్యర్థన సంఘ సభ్యుల పేర్లు తరువాత వెల్లడించబడతాయని, ఈ సభల్లో సామాన్యతెలుగు విద్యార్థుల సమస్యలు, విద్యార్థి, యువతర శక్తుల సహకారంతో సమస్యలు ఎదుర్కొనటం, సమసమాజ నిర్మాణమునకు మార్గాలన్వేషించటం జరుగుతుందని పీఠిక ప్రకటనలో వెల్లడించారు.

———:o:———

హైదరాబాద్, జనవరి 6 : శ్రీ పి. రామమోహనరావు ఆర్. టి. సి. మజ్దూర్ సంఘం కార్యదర్శి రవాణాశాఖ మంత్రి శ్రీ చొక్కారావును కలుసుకుని అమరావతి, క్రోసూరు, దూలేరురూటు ప్రయాణపు బస్సులో పనులు కోల్పోయిన వారిని ఆర్. టి. సి. లో చేర్చుకోవాలని కోరారు. నాలుగు నెలలుగా ఈ బస్సులు ఆగిపోయాయి, ఆర్. టి. సి. బస్సులు పెంచారు. అందువల్ల ఈ కార్మికులను చేర్చుకొనడం ఆలస్యం జరుగరాదన్నారు. తగు చర్య తీసుకొనడానికి మంత్రి వాగ్దానం చేశారు.

మెషినరీ అమ్మకము

కిర్లోస్కర్ (షిమోగా) రకము ప్రిసెస్ ఎగువపతి నమూనా లేతు యంత్రములు మా వద్ద సంసిద్ధముగా నున్న స్థితి నుండి లభించును. వాటిదాలా విధానముపై వెల్లింపు వివరములు వెంటనే యేర్పాటు చేయబడును. స్వయముగా చూచి సంతృప్తి పొందుటకై మా షో రూమునకు విచ్చేయండి. Modi. 28/B
Post Office Street, Madras-1.

పుస్తకములు

ట్రాన్సిస్టర్ మరియు వాల్వుల రేడియోల సంపూర్ణ మెకానిజం నేర్చుకొనుటకు తగు తెలుగు పుస్తకములు రు. 14—55, సినిమా ప్రొజెక్టరిస్టర్, స్పెక్ పెట్లు మొదలైన వాని యంత్రములు అంప్లిఫైర్ల అవగేటింగ్ మరియు రిపేరింగు పుస్తకములు రు. 9.50
సుభాష్ రేడియో హౌస్,
సికిరేకల్, నల్గొండ జిల్లా (ఎ. పి.)

ఉచితం ఆకర్షణీయమైన కేలండర్ పరుగున్నంత వరకూ
రబెక్స్ ప్రతి 20 గ్రాముల జార్ తో

6 గుణకారి మందులు
జలుబులకు జోరైన చికిత్స
రబెక్స్
జలుబు నుంచి త్వరితమైన ఉపశమనానికి ప్రత్యేకంగా సూత్రీకరించ బడింది



విద్య

ఈ రోజుల్లో మీ పిల్లలకు చదువు ఎంతైనా అవసరం. ఉన్నత విద్య లేకుండా వాళ్లు జీవితంలో పైకి రావడం చాలా కష్టం. డాక్టరు, ఇంజనీరులాంటి మంచి టెక్నికల్ చదువులు వాళ్ళకి చెప్పించి తీరాలి. ఇది మీ ధర్మం. కాని ఇది చాలా ఖర్చుతో కూడిన పని. ఈ విషయంలో జీవిత భీమా సంస్థ మీకు ఆర్థికసహాయం చేస్తుంది. ఆ సహాయాన్ని పొందండి. ఆలస్యం చేయకుండా. జీవిత బీమా వారుచేసే సదుపాయాలను పరిశీలించి, అనుకరించండి.

జీవిత భీమాకు ప్రతి మరొకటిలేదు.

EP LIC-7-73

రాష్ట్రంలో వివిధ పరిశ్రమల స్థాపనావకాశాలు: తెలుగు ప్రజా సమితి సూచన

విజయవాడ, జనవరి 6 : తెలుగుప్రాంతాల అభివృద్ధి నిమిత్త ఇటీవల ఇక్కడ తెలుగు ప్రజాసమితి ఆధ్వర్యంలో డాక్టరు టి. వి. ఎస్. వలపతిరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. వి. కె. చైతన్య, శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి, శ్రీ ఆర్. ఎస్. ఆర్. ఎం. వౌదరి, శ్రీ సి. హెచ్. రవికుమార్ మాట్లాడారు.

కోట్ల రూపాయల ఆదాయాన్నిచ్చి, వేల మందికి ఉద్యోగాలు చూపగల తెలుగు సినిమా రంగం మద్రాసునుండి వెంటనే తరలించాలని కోరారు.

ఉయ్యూరు సుగర్ ఫ్యాక్టరీ మొదలగు ఫ్యాక్టరీలకు సంబంధించిన వర్కుషాపు, పెద్ద ఫీసు ఆంధ్రప్రదేశ్ కు తరలించమని ఫ్యాక్టరీల మేనేజింగ్ డైరెక్టరు వారిని కోరారు.

గుంటూరునుండి గుంతకల్లువరకు వెంటనే బ్రాడ్ గేజ్ లైను వేయాలి. అలానే విడదవోలు నుండి కొత్తగూడెంవరకు కొత్త రైల్వే లైను వేయాలి. విజయవాడ, గుంటూరు, తెనాలి పట్టణములకు ఎలెక్ట్రికల్ రింగు లోకల్ రైలు నువేయాలి. విజయవాడ నుండి బెంగుళూరు (వయా), మద్రాసు) బొంబాయి, ఢిల్లీ హావురాలకు ఎక్స్ ప్రెస్ రైళ్లను వేయాలి. సౌత్ సెంట్రల్ రైల్వే అప్పాయింట్ కమిటీ ఆఫీసు కిందరాబాద్ కు తరలించాలి. ఈ కోర్కెలను వెంటనే నెరవేర్చవలసినదిగా కోరుతూ రైల్వేబోర్డు చైర్మనును యస్. పి. రైల్వే జనరల్ మేనేజరును కోరుతూ తీర్మానించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఇప్పుడైనా వెంటనే ప్రారంభించవలసినదిగా ఉక్కు, గనుల శాఖా మంత్రిని కోరారు.

ప్రపంచములో యెక్కడెక్కడో వున్న తెలుగు ప్రజలంతా ఒకచోటచేరి ఒకఆలోచన చేసుకొని వారి సంస్కృతి సభ్యతలను పెంపొందించుకొనుటకు ప్రపంచ తెలుగుమహాసభలను వెంటనే జరిపించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

రాష్ట్రాభివృద్ధికి ప్రధానమైన విద్యుచ్ఛక్తి పుట్టత్తికి కొత్తగూడెంవద్ద సూపర్ థర్మల్ స్టేషనులు, సీలేరువద్ద ఆలు విద్యుత్ కేంద్రమును వెంటనే నెలకొల్పవలసిందిగా కేంద్ర విద్యుత్ శాఖామంత్రిని కోరారు.

300 కోట్ల రూపాయల ఖర్చుతో 40 లక్షల యాకరాలకు నీటి వసతి కల్పించగల నందు పాడసాగర్ ఆనకట్ట వెంటనే ప్రారంభించవలసినదిగా కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి గారిని కోరుచు తీర్మానించడమైనది.

ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాలలో అనేక కష్టనష్టాలకు గురియగుచున్న యెక్కువమంది తెలుగు ప్రజలుగల ప్రాంతాలను కేంద్రప్రభుత్వంవెంటనే ఆంధ్రప్రదేశ్ లో కలపాలని ప్రధానమంత్రిని కోరుచూ తీర్మానించారు. మనియార్డరు ఫారంలు మొదలగు వానిని తెలుగులో ముద్రణ చేయించమని కోరుచూ పోస్టుమాస్టరు జనరలును కోరారు.

———:o:———

కర్నూలు జిల్లాలో గొంగళిపురుగు తెగులు

కర్నూలు, జనవరి 6: గొంగళిపురుగు తెగులువల్ల కర్నూలు జిల్లాలో పొగాకు పంట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం గలదని శాసన సభ్యుడు మాజీ మంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ శాఖవారు చర్య తీసుకున్నా తెగులు అదుపులోకి రాలేదన్నారు. ఈ తెగులును ఎదుర్కొనడానికి రైతులకు బుర్రెలు యివ్వడానికి ఉద్దేశించిన రు. 25 లక్షలను, సబ్సిడీని ప్రస్తుతం కర్నూలు జిల్లాలో పంపిణీ చేయరాదన్నారు. తెగుళ్ళ నివారణ మందులు సకాలంలో సరఫరా కాలేదన్నారు. బొన్నకంది కూడా బాగా దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయశాఖ అధికారులు సమర్థితోత్సాహంతో కృషిచేసి రైతులలో ఉత్సాహం కల్పించవలసిందిగా శ్రీ సుబ్బారెడ్డి కోరారు. (స్వ.వి.)

నేటి నుంచి ఉస్మానియా కళాశాలల పునఃప్రారంభం

హైదరాబాద్, జనవరి 6 : ఉస్మానియా విశ్వవిద్యాలయం కళాశాలలు, హాస్టల్సు అన్నీ జనవరి 7 వ తేదీ సోమవారం నుంచి పునఃప్రారంభం కాగలవని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు.

నిజాం నిల్లి నరసాపురం ప్రాంతంలో అక్రమ రవాణా చేస్తున్న లారీని అటకాయించి నిషాబృందం 75 బస్తాల బియ్యంను స్వాధీనపరచుకున్నారు. నలుగురు వ్యక్తులను రెస్టుచేసి వారిపై కేసులు నమోదు చేశారు.

విజయనగరంలో జనరల్ స్టోర్సు యజమాని చేయబడవలసిన కిరోసిన్ బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తుండగా కట్టుకున్నారు. అరెస్టు చేశారు. 122 లీటరుల కిరోసిన్ ను స్వాధీన పరచుకున్నారు. కేసు నమోదు చేశారు.

మల్లేశ్వరం గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బందరు తాలూకా, మల్లేశ్వరం గ్రామ పంచాయితీలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకుగాను సీలువేయబడిన టెండరు లేదా 11—1—1974 సాయంత్రం 3—00 గంటల వరకు రిజిస్టరు కాంట్రాక్టరులనుండి కోరబడుచున్నవి. సదరు గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్వసభ్యగారవేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం 3—30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఆఫీసు పనివేళలు కాలములో యితర వివరములు కావలసిన తెలుసుకొనవలెను.

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు	దరావత్తు
		రు.	రు.
1.	మల్లేశ్వరం పంచాయితీ ఏరియాలోని కొత్త వెరువు బారున యిటుకతో గోడ కట్టుట	4900.00	490.00
2.	హరిజనవాడ వద్ద మరుగు దొడ్డి కట్టుట.	4700.00	470.00

(సం.) గంగుమోయి సాంబమూర్తి,
సర్పంచ్,
మల్లేశ్వరం గ్రామపంచాయితీ, బందరు తాలూకా, కృష్ణా జిల్లా

మల్లేశ్వరం
తి. 3-1-74

విజయవాడ మునిసిపాలిటి

R. C. E 5—No. 13884 / 73 D. 2—1—1974

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు వారికి 19—1—1974 సాయంత్రం 3 గంటలలోపు అ

సంక్రాంతి పండుగ సందర్భములో 13–1–74 ఆదివారము కూడా షాపు తీయబడును.

పిల్లలపండుగయు విద్యాతిరుణమైన షోరూమ్
వింతకొనుల సంక్రాంతి!
ఆనందకరమైన సంక్రాంతిని ఆదర్శవరమైన వస్త్రాలను అత్యుత్తమసుందరమైనడిజైన్లను
మిల్స్ & క్లాత్ సెంటర్
ఏలూరురోడ్డు విజయవాడ.2
ఫోన్: 74813



శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు
శాలోఫెన్ తలనొప్పి, ఫ్లూ, వంటినొప్పి, ఒళ్లు నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ డాక్టర్లు సిఫారసుచేసే పటువైన ప్రక్రియ కలిగియుంది.



హరిజనుల ఇళ్ల స్థలాలు: గుంటూరు జిల్లా బృహత్ పథకం

గుంటూరు, జనవరి 6 : బదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గుంటూరు జిల్లాలోని హరిజనుల కందరికీ ఇళ్ల స్థలాలు లభించజేసేందుకు రు 4.5 కోట్లు ఖర్చు కాగల ఒక బృహత్పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి తెల్పారు.

నీరుకొండ గ్రామంలో హరిజన దినోత్సవం సందర్భంగా మహాత్ముని జీవితంపై తోలుబొమ్మలాటను ప్రారంభిస్తూ ఆయన శనివారం చెప్పారు.

బి. డి. ఒ. శ్రీ జె. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

—— o:o ——

మదిర పంచాయతీ అధ్యక్షుడుగా సి. వెంకటేశ్వరరావు ఎన్నిక

ఖమ్మం, జనవరి 6: ఖమ్మంజిల్లా గ్రామ పంచాయతీకి శ్రీ చెరుకుమల్లి వెంకటేశ్వరరావు (కాంగ్రెసు) అధ్యక్షుడుగా మొన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నిక డిసెంబరు 8 వ తేదీన జరుగవలసిందిగాని, ఎన్నికల నిర్వహణాధికారి అనుపాలించబడటం వల్ల జరుగలేదు.

ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ కె. వి. ఆనందరావు మొన్న ఈ ఎన్నిక నిర్వహించారు.

—— o:o ——

పెద్దాపురంలో డా. దివాకర్ల పనంగళ

పెద్దాపురం, జనవరి 6 : తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయములో 33వ వార్షిక దశావతార మహోత్సవము సందర్భంగా డాక్టర్ దివాకర్ల వెంకటావధాని "భక్తి యోగం" అనే అంశంపై ప్రసంగించారు.

శ్రీ వేంకటేశ్వర దేవస్థానం ధర్మకర్తల సంఘాధ్యక్షులు శ్రీ మంగిపూడి సూర్యరావారావు స్వాగతం పలకగా, స్థానిక మహిళా సభ కళాశాల తెలుగు లెక్చరరు శ్రీ ఏం. లక్ష్మీనారాయణ— డాక్టరు వెంకటావధానిని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ ఏం. ఎస్. రావారావు ఖద్దరు శాలువ, చందన తాంబూలాలతో డాక్టరు వెంకటావధానిని, ఉత్సవ సంఘం తరపున సన్మానించారు.

—— :o: ——

అమలాపురం మాస్టర్ ప్రింటర్ల సంఘం అధ్యక్షుని మృతి

అమలాపురం, జనవరి 6 : అమలాపురం మాస్టర్ ప్రింటర్సు సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఆదినారాయణ ఈ 1వ తేదీ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు,ఉన్నారు

శ్రీ ఆదినారాయణ మాస్టర్ ప్రింటర్సు సంఘానికి నాలుగుసార్లు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మృతిపట్ల సంతాప సూచకంగా మాస్టర్ ప్రింటర్సు తమ సంస్థలను మూసివేశారు.

పంచాయతీరాజ్ సంస్థలను సజీవం చేయాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : పంచాయతీ రాజ్య సంస్థలకు ఉన్న అధికారాలు నామమాత్రమని, అధికారుల జోక్యం హెచ్చుగా ఉన్నదని, వాటికి నిజమయిన అధికారాలు యిచ్చినప్పుడు , వాటి ప్రతిష్ట— అప్రతిష్టలకు వారిని బాధ్యులు చేయవచ్చు గాని, అధికారులు చేస్తున్న పనులకుకూడా ప్రతిష్టను వారికి, అప్రతిష్టను తమకు కట్టబెట్టరాదని ఆంధ్ర—రాయలసీమ— తెలంగాణా జిల్లాపరిషత్తుల ప్రతినిధులు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సత్కార సభలో నేడు చెప్పడించారు.

హైదరాబాద్ జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ మామిడి భోజారెడ్డి పంచాయతీ రాజ్య సంస్థను గురించి ముఖ్యమంత్రి దగ్గర హడావుడిగా ఆలోచించరు పిల్లలను కన్న తల్లికి కుటుంబనియంత్రణను గురించి హితబోధ చేసినట్లుగా ఉండగూడదని సభ్యులు తూటా ఉండగా చెప్పారు. శ్రీ వెంగళరావు ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షులుగా ఉండగా తాము అక్కడకు వెళ్లి కట్టుదిట్టంగా ఆయన పనులు ఎలా చేయించగలిగారో చూసి నేర్చుకువచ్చామన్నారు.

"ఆయన చేయగలిగింది చెబుతారు. చెప్పినదే చేస్తారు" అని ప్రజలంతా అనుకొంటున్న మాటను శ్రీ భోజారెడ్డి ఉదహరిస్తూ ఇలా అన్నారు:—

"నరసింహం సంఘం సిఫారసులు ఉన్నాయి, వెంగళరావు సంఘం సిఫార్సులు ఉన్నాయి. అసలు మనవాళ్ల దోరణి సగటు దోరణి. అది కొంత— ఇది కొంత చేస్తారు. సగం ప్రత్యక్ష ఎన్నికలు. సగం పరోక్ష ఎన్నికలు. పరోక్ష ఎన్నికలలో అనీతి ఉన్నదంటే, ప్రత్యక్ష ఎన్నికలలో మాత్రం లేదా ? నీతి— అనీతి వ్యక్తులను బట్టి ఉంటుంది. నిజంగా ఈ సంస్థల నిర్వాహకులపై వచ్చిన నిందలకు నేను సిగ్గుపడుతున్నాను. విచారపడుతున్నాను. ఒక్కసారిగా జరిగిన పరిపాలన అధికారుల ఆధ్వర్యంలోనే జరిగింది. కరువు కాటకాల నిధుల వినియోగం కలెక్టరు ఆజ్ఞాయుక్తంలోనే జరిగింది. ఇది సరిగా వినియోగం కాకపోతే నింద అధికారులపై పడాలా? ఆనధికారులపై పడాలా ? ఒకరిపై వచ్చే నింద మరొకరిపై పడుతుంది. (నవ్వు). మొత్తానికి ఒక దిగజారుడు పరిస్థితి వచ్చింది. ఒక్క వ్యవహారంలో మంత్రికూడా అధికార స్థాయిలో చేయించలేని పని క్రింది స్థాయిలోని ఒక గ్రామసేవకుడు చేయించగలిగాడంటే నేను ఆశ్చర్యపోయాను. నేను అనధికారి కావచ్చు. మా అన్న అధికారి కావచ్చు. నీతి అనీతి అనేవి ఒకరి గుత్త సొమ్ముకాదు. మీరు నుంచి వస్తోందా ? క్రింది నుంచి వస్తోందా ? లేక ఈ బల్లనుంచి ఆ బల్ల మీదికా ? (శ్రీ రంగారెడ్డి— ఉభయత్రా) ఆ బల్లమీదినుంచి ఈ బల్లమీదికా ? అధికారుల కూడా అనధికారుల మీద విశ్వాసం ఉండాలి. ముఖ్యమంత్రికి, మంత్రికి ఉండాలి. కాళ్లు, చేతులు కట్టేసి ఇక పని చెయ్యి అంటే ఎలా చేస్తారని ? శ్రీ వెంగళరావు గారు అంటున్న మాట నేనూ చెబుతున్నాను.

పై సదస్సులకాని రాజకీయ వాదులకు 321 పంచాయతీ సమితి అధ్యక్ష పదవులు, 21 జిల్లాపరిషత్తు అధ్యక్ష పదవులు, పునరావస్థ వ్యవహారంగా భావించరాదు. పంచాయతీ అప్పుడికి బ్యాంకులో డబ్బు తీసే అధికారం లేకపోతే వాడు ఏమి చేస్తాడు ? దుర్వినియోగం చేయబడుతున్నవాడయితే వాడు అయిదు పది తీసుకున్నట్లయితే కార్యనిర్వాహక ఉద్యోగి మొత్తం ఒకేసారి లాగేస్తాడు. మంచిని పెంచాలి. బలహీనవర్గాల మీద ఇప్పుడెక్కువ మోజు కనిపిస్తోంది. మంచిదే. దానికి తగిన పనరులు కూడా పెంచాలి".

కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు పరిపాలనలో ప్రజలకు ఒకటి కనిపిస్తోందని పంచాయితీరాజ్య నిర్వాహకులకు మీద ఉన్న అపోహల గూర్చి మాట్లాడే ముందు, వారికి బాధ్యత ఎంత వరకు ఉన్నదో ఆలోచించవలసినదని కోరారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులకు అధికారాలు ఎంతవరకు ఉన్నాయో, కూడా ఒకసారి చూసుకోమన్నారు. ప్రజలు విరాళాలిచ్చిన సందర్భాలలో పూర్వాధ్యక్షులు ఉన్న పాయములో పనులు మరుకుగా ఎలా చేయగలిగారో ఇప్పుడు ఎందుకు చేయలేపోటన్నారో ఒకసారి ఆలోచించాలన్నారు. పంచాయతీరాజ్య అధికారులకుకూడా ఒక్క నాధుడంటూ లేడని, అనేకమంది ఉన్నప్పుడు వారికి ఎవ్వరు బాధ్యులో ఆలోచించాలని అన్నారు. బాధ్యత ఒకరికి యిచ్చి నిందలు మరొకరి నెత్తిన చేయడం సరికాదన్నారు. యిప్పుడు ఈ నామమాత్ర సంస్థలను సజీవ సంస్థలను చేయాలని కోరారు.

కడపజిల్లా అధ్యక్షులు శ్రీ డి. సూర్యనారాయణరెడ్డి ఈ వ్యవస్థలో వృద్ధత వచ్చిందని, దాని ఎడ ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లి ప్రేమ తొలగించినప్పుడే యిది . బాగుపడగలదన్నారు. పంచతత్వం పనికిరాదన్నారు.

పంచాయతీరాజ పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజారావు సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ పంచాయితీరాజ్య వ్యవస్థలో యిటీవల కనిపిస్తున్న స్తబ్దతను తొలగించడానికి అని చైతన్యంగా పనిచేయడానికి ముఖ్యమంత్రి తోడ్పడాలన్నారు. పంచాయతీ రాజ్య సంస్థలకు తోడ్పడే ఒక ఆర్థిక సంస్థను ఏర్పాటుచేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య శాఖాధికారి నుంచి మరల పంచాయతీ సమితులకు అప్పగించాలని అన్నారు. జిల్లా సెలెక్షన్ కమిటీలో జిల్లా రెవిన్యూ అధికారిని సభ్యునిగా చూపిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని, పంచాయితీరాజ్య సంస్థలకు శ్రీ ఉన్న బకాయిలు 9 లక్షల విరాళాలు యిచ్చినట్లయితే పంచాయితీరాజ్య ముద్రణాలయాన్ని అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పడగలదన్నారు.

—— :o: ——

తోట వల్లూరులంక బంజర్ల పంపిణీకి విజ్ఞప్తి

తోట్లవల్లూరు, జనవరి 6 : తోట్లవల్లూరు పీర్కాలోని 8 వేల ఎకరాల లంక బంజరు భూములను అన్ని కులాల పేదలక కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంచాలని, వ్యక్తిగత పోమీపై వెయ్యిరూపాయల దీర్ఘ కాలపు అప్పు భూమి పొందిన ప్రతికుటుంబానికి ఇవ్వాలని కోరుతూ ఇక్కడ జరిగిన వ్యవసాయ కూలి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో తీర్మానం జరిగింది. 15 గ్రామాలు నుంచి 1200 మంది పాల్గొన్న ఈ సభకు శ్రీ ఎన్. శ్రీనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ టి. జె. రత్నం ప్రారంభోపన్యాసం చేశారు. కృష్ణాజిల్లా దళితజాతుల సంఘాధ్యక్షులు శ్రీ కోనేరు రంగారావు అందరికీ స్వాగతం చెప్పారు. శ్రీ పాముల కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పశ్చిమగోదావరి ఉపాధ్యాయుల సాధకబాధకాలు

ఏలూరు, జనవరి 6 : శాసనమండలి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. భుజంగరావు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ఏలూరులో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. కృష్ణమూర్తిని జిల్లా పరిషత్ డెప్యూటీ కార్యదర్శి శ్రీ కొల్లూరి కృష్ణమూర్తి కలిసికొని, జిల్లాలోగల ఉపాధ్యాయ సమస్యలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. జిల్లాలో స్టాయిఫండరీ పోస్టులలో చేయబడిన ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు లేవనీ, వారిజీతాల కొరకై నిధులను వెంటనే విడుదల చేయాలని, స్పెషల్ స్కూళ్లు, ఎయిడెడ్ స్కూళ్లులలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మూడవ వెయ్యేటి జిని కలిపి వారి జీతాలను సవరించుటకు అన్ని మేనేజమెంట్లకు ఆదేశాలు పంపించాలని, జిల్లా పరిషత్‌లోని టెంపరరీ టీచర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, ఉపాధ్యాయుల పిల్లల వివాహము నిమిత్తమై అప్పులు ఇచ్చుటకుగాను కొంతసొమ్ము జిల్లాపరిషత్‌లో కేటాయించాలని 1968 సంవత్సరంనుండి ఉపాధ్యాయులకు రావలసిన వివిధ రకములైన బకాయిలను వెంటనే చెల్లించు ఏర్పాట్లు గావించాలని కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో రాష్ట్ర ఉపాధ్యాయ పరిషత్ సంయుక్త కార్యదర్శి శ్రీ మారెళ్ల పూడి వీరభద్రరావు, రాష్ట్ర మునిసిపల్ టీచర్సు యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ నోరి రామశర్మ ప్రభృతులున్నారు.

—— :o: ——

ఖమ్మం జిల్లా గ్రామ అభివృద్ధి అధికారుల సంఘం

ఖమ్మం, జనవరి 6 : ఖమ్మంజిల్లా గ్రామాభివృద్ధి అధికారుల సమావేశం యిటీవల ఇక్కడ జరిగింది. శ్రీ ఏం. ఆనంతరాములు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ విభేదాల విస్మరించి సమైక్యంగా పని చేయాలని శ్రీ అనంతరాములు చెప్పారు. తాము ముఖ్యమంత్రిని యిటీవల కలుసుకున్నామని, తమ సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి త్వరితంగా పరిష్కరిస్తామన్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ప్రారంభించే అభివృద్ధి కార్యక్రమాలలో చిత్తశుద్ధితో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అహూతులకు కన్వీనర్ శ్రీ కె. వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఎ. సత్యం, కె. వెంకటేశ్వర్లు, జి. వాసుదేవరెడ్డి, కె. పద్మావతి, కృష్ణమూర్తి, కె. నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ దిగువ కార్యవర్గం ఎన్నికైంది. ఎం. ధనలక్ష్మి : అధ్యక్షులు, జె. పురుషోత్తం, పి. కోటేశ్వరరావు : ఉపాధ్యక్షులు, కె. వెంకటేశ్వర్లు కార్యదర్శి, టి. ఎస్. ఎస్. రాజు : సంయుక్త కార్యదర్శి, జి. ఎస్. పానకాలరావు కోశాధికారి.

మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష
శిక్షణ చివరి కొత్త బ్యాచ్ క్లాసులు 10–1–74 నుండి
B. Sc. లెవెల్లోగూడా మరొక సెక్షన్ ప్రారంభిస్తున్నాము
ముందుగా సీటు రిజర్వు చేసుకున్న బాలురకు, బాలికలకు హాస్టలు వసతి గలదు.
Intensive Batch Classes From 9—1—74
శాంతాకాలేజి గుంటూరు–2
ఫోన్: 21522

అమోఘమైన ఇవిమెడి రసాయనిక మిశ్రమం
నిలకడైన శక్తి, మంచి పని కలుగ జేస్తుంది

నం. 1035
ధ. 1.88
పన్నులు అదనం
నీలి పైభాగంగల
ఎవరెడి
1055 మరియు 1035
ట్రాన్సిస్టర్ బ్యాటరీలు
పెలగొంచెం అధికం
మన్నిక అత్యధికం
నం. 1055
ధ. 1.55
పన్నులు అదనం
UNION CARBIDE
UC 7527

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్
ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిలో మీ పత్తి, మిరప, కూరగాయలు మరియు పేరుకనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు–దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.
* మనుష్యులకు మరియు జంతువులకు విషపాయకరం.
మరిన్ని వివరాలకు వ్రాయండి:
రాలీస్ ఇండియా లిమిటెడ్
బిగ్ బైర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
21 రేస్‌కోర్స్ రోడ్, బాంబాయి 400 001
మద్రాసు, కలకత్తా, న్యూఢిల్లీ నగరాలలో గూడా
TATA FISON RALLIS



విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.

45* పైసలకు 10
* సిఫారసు చేయబడిన అధికతమ విక్రయ ధర (స్థానిక పన్నుల అదనం)
వి ఎస్ టి తయారీ
CHVS-91-155

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.